News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 03 | సంచిక :156 | ఖమ్మం | సోమవారం, జూలై 21, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



# మహంకాళికి బోనం.. భాగ్యనగరిలో సంబురం

- ఘనంగా ప్రారంభమైన లాల్ దర్వాజా సింహవాహిని మహంకాళి బోనాలు
- పట్టువస్త్రాలు సమర్పించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- 2,500 మంది పోలీసులతో బందోబస్తు
- ఆకతాయిల ఆట కట్టించేందుకు మఫ్టీలో షీ టీమ్స్



### రాష్ట్రాన్ని, ప్రజలను సుభిక్షంగా చూడాలని అమ్మవారిని కోరుకున్నా

తెలంగాణ రాష్ట్రాన్ని, రాష్ట్ర ప్రజలను సుభిక్షంగా చూడాలని అమ్మవారిని కోరుకున్నానని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఆషాడమాస బోనాల పండుగ పురస్కరించుకుని ఆదివారం (జూలై 20) హైదరాబాద్ ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్?తో కలిసి లాల్ దర్వాజా అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. ఈ సందర్భంగా భట్టి విక్రమార్కకు ఆలయ అర్చకులు, అధికారులు ఘన స్వాగతం పలికారు.అనంతరం లాల్ దర్వాజ్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వివరాలు 2లో..

భాగ్యనగరం బోనమెత్తింది. ఆషాఢమాసం బోనాల జాతర సందర్భంగా ఆదివారం పాతబస్తీ లాల్‌దర్వాజా సింహవాహిని మహంకాళి అమ్మవారి ఆలయంతోపాటు నగరవ్యాప్తంగా మహంకాళి ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి

వివరాలు 2లో..

## సీఎం రేవంత్ రెడ్డితో సినీ నటుడు దుల్కర్ సల్మాన్ ప్రత్యేక భేటీ



- జూబ్లీహిల్స్ లోని రేవంత్ నివాసంలో మర్యాదపూర్వక భేటీ
- దుల్కర్ వెంట నిర్మాతలు స్వప్న దత్, చెరుకూరి సుధాకర్
- దుల్కర్ కు శాలువా కప్పిన రేవంత్ రెడ్డి

మలయాళ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్, సినీ నిర్మాత స్వప్న దత్ సీఎం రేవంత్ రెడ్డితో ప్రత్యేక భేటీ అయ్యారు. ఇవాళ (జులై20న) జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి దుల్కర్ సల్మాన్‌ను శాలువ కప్పి సత్కరించారు. అయితే, ఈ ప్రత్యేక భేటీ.. సినిమా షూటింగ్?కి సంబంధించిన పర్మిషన్ కోసమా? లేక ఏదైనా రాజకీయ కోణమా? అనేది తెలియాల్సి ఉంది. ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారిని జూబ్లీహిల్స్ నివాసంలో సినీ నటుడు దుల్కర్ సల్మాన్ గారు, సినీ నిర్మాత సప్న దత్ గారితో పాటు పలువురు మర్యాద పూర్వకంగా కలిశారు. హీరో దుల్కర్ సల్మాన్.. ప్రస్తుతం తెలుగు, మలయాళ సినిమాల్లో నటిస్తున్నాడు. తెలుగులో మహానటి, సీతారామం, లక్కీ భాస్కర్ లాంటి వరుస చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యాడు. ఇపుడీ మలయాళ స్టార్ దుల్కర్ 'ఆకాశంలో ఒక తార' అనే మూవీతో ప్రేక్షకుల ముందుకు రానున్నాడు. పవన్ సాదినేని దర్శకత్వం వహిస్తుండగా స్వప్న సినిమా మరియు గీతా ఆర్ట్స్ బ్యానర్స్ కలసి సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.

అలాగే, 1950 మద్రాస్ బ్యాక్‌డ్రాప్‌లో 'కాంత' అనే మూవీ చేస్తున్నాడు. సెల్వమణి సెల్వరాజ్ రూపొందిస్తున్నాడు. రానా దగ్గుబాటి, దుల్కర్ సల్మాన్, ప్రశాంత్ పొట్లూరి, జోమ్ వర్గీస్ కలిసి నిర్మిస్తున్నారు.

## రష్యాలో భారీ భూకంపం.. సునామీ హెచ్చరికలు

- భూకంపం తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 7.4గా నమోదు
- కమ్చట్కా ద్వీపకల్పానికి సునామీ హెచ్చరికలు జారీ
- ముందు జాగ్రత్తగా పౌరులు సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని అధికారుల సూచన



రష్యాలో భారీ భూకంపం సంభవించింది. రష్యా తీరంలో సంభవించిన ఈ భూకంపం తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 7.4గా నమోదైనట్లు అధికారులు తెలిపారు. పెట్రోపవ్ లావ్‌స్కీ-కామ్చాట్కా

వివరాలు 2లో..

## రాహుల్ సిప్లిగంజ్ కు సీఎం రేవంత్ రూ. కోటి బహుమతి



తెలంగాణ బోనాల పండుగ వేళ హైదరాబాదీ సింగర్ రాహుల్ సిప్లిగంజ్ కు ప్రభు త్వం రూ. కోటి నజరానా ప్రకటించింది. దీనికి సంబంధించిన చెక్కును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సింగర్ రాహుల్ సిప్లిగంజ్ కు అందించారు. రాష్ట్ర యువతకు రాహుల్ సిప్లిగంజ్ ఆదర్శనీయమని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి కొనియాడారు. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం నటీనటులకు గద్దర్ ఫిలిం అవార్డ్స్ అందించిన విషయం తెలిసిందే. ఈ వేదికపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా రాహుల్ సిప్లిగంజ్ పేరును ప్రస్తావించారు. రాహుల్

వివరాలు 2లో..

## భారత్ మరో కీలక ఘనత... మలేరియా నివారణకు స్వదేశీ వ్యాక్సిన్

- భారతీయ పరిశోధన సంస్థల కీలక ముందడుగు
- అడ్‌ఫాల్సివాక్స్' పేరిట స్వదేశీ మలేరియా వ్యాక్సిన్ అభివృద్ధి
- సంప్రదాయ వ్యాక్సిన్ లతో పోల్చితే విస్తృత రక్షణ




భారత్ మలేరియా నిర్మూలన దిశగా కీలక ముందడుగు వేసింది. భారత వైద్య పరిశోధన మండలి (ICMR), భువనేశ్వర్‌లోని రీజనల్ మెడికల్ రీసెర్చ్ సెంటర్ (RMRCBB), నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మలేరియా రీసెర్చ్ (NIMR) మరియు డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ–నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇమ్యూనాలజీ (DBT-NII) సంయుక్తంగా 'అడ్‌ఫాల్సివాక్స్' అనే స్వదేశీ మలేరియా వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేస్తున్నాయి. ఈ వ్యాక్సిన్ ను మలేరియాకు కారణమయ్యే అత్యంత ప్రమాదకరమైన ప్లాస్మోడియం ఫాల్సిపారమ్ పరాన్నజీవి యొక్క రెండు కీలక దశలను లక్ష్యంగా చేసుకుని రూపొందించారు. ప్రీ–క్లినికల్ పరీక్షల్లో ఈ వ్యాక్సిన్ అద్భుతమైన ఫలితాలను చూపింది. ఇది ప్లాస్మోడియం ఒకే దశను లక్ష్యంగా చేసుకునే సాంప్రదాయ వ్యాక్సిన్‌లతో పోలిస్తే విస్తృత రక్షణను అందిస్తుందని, రోగనిరోధక వ్యవస్థ నుంచి మలేరియా పరాన్నజీవి తప్పించుకునే అవకాశం

వివరాలు 2లో..

# సభా సమరమే

### నేటి నుంచి పార్లమెంటు వర్షాకాల సమావేశాలు

### ప్రధాని సమాధానానికి విపక్షాల పట్టు



ఆపరేషన్ సిందూర్ సహా అనేక అంశాలపై ప్రశ్నల్ని సంధించడానికి విపక్షాలు మూకుమ్మడిగా సన్నద్ధమవుతున్న తరుణంలో పార్లమెంటు వర్షాకాల సమావేశాలు సోమవారం ప్రారంభం కాబోతున్నాయి. దీనిలో అనుసరించాల్సిన వ్యూహంపై ఇండియా కూటమి నేతృత్వంలోని విపక్షాలు ఇప్పటికే వ్యూహరచన చేశాయి. అధికార కూటమి కూడా ప్రతిపక్షాలను ఎదుర్కొనేందుకు పూర్తి సన్నద్ధంగా ఉంది. నిబంధనల ప్రకారం వెళ్తే ఏ అంశంపైనైనా చర్చకు సిద్ధమేనని ప్రభుత్వం చెబుతోంది. ఆపరేషన్ సిందూర్ తర్వాత పార్లమెంటు సమావేశాలు జరగడం ఇదే తొలిసారి. ఈ ఏడాది జనవరి 31న మొదలైన బడ్జెట్ సమావేశాలు ఏప్రిల్ 4న ముగిశాయి. సమావేశాల్లో తాము లేవనెత్తే అంశాలపై ప్రధాని స్పందించాల్సిందేనని

వివరాలు 2లో..

## రాజమండ్రి సెంట్రల్ జైలుకు మిథున్ రెడ్డి తరలింపు

- ఏపీ లిక్కర్ స్కాంలో మిథున్ రెడ్డి అరెస్ట్
- ఏసీబీ కోర్టులో హాజరు
- ఆగస్టు 1 వరకు జ్యుడిషియల్ రిమాండ్



ఏపీ లిక్కర్ స్కాం కేసులో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డిని రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించారు. ఈ కేసులో కీలక నిందితుడిగా (ఏ4) ఉన్న మిథున్ రెడ్డిని శనివారం రాత్రి 8:30 గంటల సమయంలో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) అరెస్టు చేసింది. విజయవాడలోని సిట్ కార్యాలయంలో సుమారు

వివరాలు 2లో..

## బీజేపీ హైకమాండ్ చెబితే ఎమ్మెల్యే పదవికి కూడా రాజీనామా చేస్తా

- పార్టీ నాయకత్వంపై అసంతృప్తితో ఉన్న రాజాసింగ్
- ఇటీవలే బీజేపీకి రాజీనామా
- ఎమ్మెల్యేగా కొనసాగుతున్న వైనం



కొంతకాలంగా పార్టీ నాయకత్వంపై అసంతృప్తితో ఉన్న గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ ఇటీవలే బీజేపీకి రాజీనామా చేయడం తెలిసిందే. తాజాగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బీజేపీ హైకమాండ్ చెబితే, ఎమ్మెల్యే పదవికి కూడా రాజీనామా చేస్తానని అన్నారు. బీజేపీ పెద్దల నిర్ణయాన్ని పాటిస్తానని తెలిపారు. బోనాల సందర్భంగా నగరంలోని సింహవాహిని మహంకాళి

వివరాలు 2లో..

# మహాంకాళికి బోనం.. భాగ్యనగరిలో సంబురం

- మొదటి పేజీ తరువాయి
వెంకట్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరి వేర్వేరు ఆలయాలను సందర్శించి అమ్మవార్లకు పట్టువస్త్రాలు సమర్పించారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పలు ఆలయాలను సందర్శించి పూజలు నిర్వహించారు. బోనాల పండగ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ శు భాకాంక్షలు తెలిపారు.

**ఆధ్యాత్మిక సంస్కృతికి ప్రతీక బోనాలు: సీఎం**

: తెలంగాణ ప్రజల ఆధ్యాత్మిక సంస్కృతికి ప్రతీక బోనాల పండగ అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. నెల రోజుల పాటు కొనసాగిన బోనాల ఉత్సవాలు విజయవంతం కావడం పట్ల సీఎం హర్షంవ్యక్తం చేశారు. దేవాదాయ శాఖ, ఇతర శాఖల కృషి, పర్యవేక్షణతో ఇది సాధ్యమైందని ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. "ప్రకృతితో మమేకమై జీవించే వ్యవసాయ ఆధారిత తెలంగాణ గడ్డ మీద నుంచి బోనాల వైభవం ప్రపంచానికి ప్రదర్శితం అవుతుంది. బోనాల ఉత్సవాలు విజయవంతం కావడానికి కృషి చేసిన అన్ని శాఖల అధికారులకు, సిబ్బందికి అభినందనలు" అని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

### రాష్ట్రాన్ని, ప్రజలను సుభిక్షంగా చూడాలని అమ్మవారిని కోరుకున్నా

ఈ సందర్భంగా భట్టి మీడియాతో మాట్లాడుతూ.. హైదరాబాద్ జంట నగరాల ప్రజలకు బోనాల పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. బోనాలు తెలంగాణ సంస్కృతిలో ఒక భాగమని అన్నారు. గోల్కొండలో మొదలైన ఆషాఢ బోనాలు బల్కంపేట, సికింద్రాబాద్, లాల్ దర్వాజలో విజయవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. అమ్మవారికి బోనం సమర్పించేందుకు లక్షలాదిగా వస్తోన్న భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. మంత్రి పొన్నంతో కలిసి ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించడం సంతోషంగా ఉందన్నారు. 1290 కోట్ల రూపాయలతో దేవాలయాల అభివృద్ధికి తమ ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని తెలిపారు. నగరంలో బోనాల ఉత్సవాలకు 20 కోట్ల రూపాయలు రిలీజ్ చేశామని చెప్పారు

# సభా సమరమే

- మొదటి పేజీ తరువాయి
విపక్షం డిమాండ్ చేసింది. రాజ్యసభాపక్ష నేత జె.పి.నడ్డా అధ్యక్షతన ఆదివారం జరిగిన అఖిలపక్ష సమావేశానికి పలు పార్టీల నాయకులు హాజరయ్యారు. కేంద్ర మంత్రులు అర్జున్‌రామ్ మేఘ్‌వాల్, రాందాస్ అఠావలె, కాంగ్రెస్ నేతలు–జైరాం రమేశ్, గౌరవ్ గొగొయ్, ఎన్సీపీ–ఎస్పీ నాయకురాలు సుప్రియా సూలె, డీఎంకే నేత టి.ఆర్.బాలుతో పాటు భారాస, వైకాపా, జేడీయూ, ఏఐఏడీఎంకే, సీపీఎం తదితర పార్టీల ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. నేతలు తమతమ రాష్ట్రాల సమస్యల్ని ప్రస్తావించారు. ప్రధాని మోదీ పార్లమెంటులో సమాధానాలు చెప్పాలని గొగొయ్ డిమాండ్ చేశారు. ఆపరేషన్ సిందూర్‌పై ప్రధాని పార్లమెంటులో సమాధానం చెప్పకపోవచ్చని ప్రభుత్వ వర్గాలు అంటున్నాయి. రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ సవివర ప్రకటన చేస్తారని చెబుతున్నాయి. పాక్‌ను ఎండగట్టడానికి విదేశాలకు బృందాలుగా వెళ్లిన ఎంపీలు ఆ అంశంపై సభలో చర్చను కోరుకుంటున్నారు.

**'ఆపరేషన్ సిందూర్'పై చర్చకు సిద్ధం: కేంద్రం**

పార్లమెంటు నియమాలు, సంప్రదాయాలకు అనుగుణంగా పార్లమెంటు సమావేశాల్లో 'ఆపరేషన్ సిందూర్' సహా అన్ని అంశాలు చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు విలేకరులకు చెప్పారు. ప్రధాని పార్లమెంటులోనే ఉంటారని, ఆయా శాఖలకు సంబంధించిన అంశాలపై సంబంధిత మంత్రులు స్పందిస్తారని వివరించారు.

**ఈ బిల్లులు ప్రవేశపెట్టే అవకాశం**

జన్ విశ్వాస్ (నిబంధనల సవరణ), ఐఐఎం (సవరణ), పన్ను చట్టాలు (సవరణ), గనులు–ఖనిజాలు (అభివృద్ధి,
నియంత్రణ) సవరణ, జాతీయ క్రీడా పాలన, జాతీయ డోపింగ్ నిరోధక (సవరణ) బిల్లు వంటివి ప్రవేశపెట్టాలని అధికార పక్షం ప్రతిపాదిస్తోంది. అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ అభిశంసనకు తీర్మానం ప్రవేశపెట్టేందుకూ రంగం సిద్ధమవుతోంది.

# రాజమండ్రి సెంట్రల్ జైలుకు మిథున్ రెడ్డి తరలింపు

- మొదటి పేజీ తరువాయి
ఏడు గంటల పాటు సుదీర్ఘ విచారణ అనంతరం మిథున్ రెడ్డిని అరెస్టు చేసినట్లు సిట్ అధికారులు ఆయన కుటుంబ సభ్యులకు తెలియజేశారు.ఆదివారం నాడు విజయవాడ ఏసీబీ కోర్టులో మిథున్ రెడ్డిని హాజరుపర్చగా, కోర్టు ఆయనకు ఆగస్టు 1 వరకు జ్యుడిషియల్ రిమాండ్ విధించింది. దాంతో ఆయనను రాజమండ్రి కేంద్ర కారాగారానికి తరలించారు. రాజమండ్రి జైలు వద్ద వైసీపీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో చేరుకోవడంతో హైటెన్షన్ వాతావరణం నెలకొంది. పోలీసులు జైలు గేటు వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేసి, కార్యకర్తలను అడ్డుకున్నారు. నేరుగా వాహనంలోనే జైలులోపలికి తీసుకెళ్లారు. దాంతో కార్యకర్తలు వెనుదిరిగారు.ఈ కేసులో లిక్కర్ పాలసీ రూపకల్పన, షెల్ కంపెనీలకు ముడుపుల సరఫరా, ఆర్థిక అవకతవకలు, మనీలాండరింగ్‌లో మిథున్ రెడ్డి ప్రమేయం ఉన్నట్లు సిట్ ఆరోపిస్తోంది. ఈ కేసులో సిట్ ఇప్పటివరకు 300 పేజీల ప్రాథమిక చార్జ్‌షీట్‌ను దాఖలు చేసింది, ఇందులో 268 మంది సాక్షులను విచారించినట్లు, రూ.62 కోట్లు స్వాధీనం చేసుకున్నట్లు

కోర్టుకు తెలిపింది. కాగా, వైసీపీ నాయకులు మిథున్ రెడ్డి అరెస్టును తీవ్రంగా ఖండించారు. మిథున్ రెడ్డి తండ్రి, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ, ఈ కేసు పూర్తిగా రాజకీయ కక్షతో కూడినదని, మిథున్ ఎలాంటి తప్పు చేయలేదని, చట్టపరంగా నిర్దోషిగా బయటకు వస్తాడని అన్నారు.

## ఇస్కాన్ రెస్టారెంట్?కెళ్లి.. ఇది వెజ్ హొటలా అని అడిగి మరీ.. కావాలని చికెన్ తిన్నాడు !

లండన్‌లో ఇస్కాన్ ఆధ్వర్యంలో నడుస్తున్న గోవింద రెస్టారెంట్‌లో ఒక విదేశీయుడి ప్రవర్తన వివాదాస్పదమైంది. ఇస్కాన్ రెస్టారెంట్‌లో కేవలం శాకాహారం
మాత్రమే అందుబాటులో
ఉంటుంది. అలాంటి చోట.. ఒక విదేశీయుడు ఉద్దేశపూర్వకంగా ఆ రెస్టారెంట్?లోకి వెళ్లి.. ఆ రెస్టారెంట్ సిబ్బందితో మాట్లాడుతూ.. కేఎఫ్?సీ బకెట్ బయటకు తీసి చికెన్ ముక్కలు తిన్నాడు. ఇక్కడ అలా నాన్ వెజ్ తీసుకురాకూడదని, తినకూడదని ఇస్కాన్ రెస్టారెంట్ సిబ్బంది ఎంత చెప్పినా ఆ యువకుడు వినలేదు.
ఉద్దేశపూర్వకంగా జాత్యంహకార ధోరణిలో, మత విశ్వాసాలను దెబ్బతీసే విధంగా ఆ విదేశీయుడు ప్రవర్తించడంపై విమర్శలు వ్యక్తమయ్యాయి. సోషల్ మీడియాలో ఈ ఘటనకు సంబంధించిన వీడియో వైరల్ అయింది. సెక్యూరిటీ సిబ్బంది జోక్యం చేసుకుని అతనిని




బయటకు పంపించేంత వరకూ ఆ శాకాహార రెస్టారెంట్?లో నాన్?వెజ్ తింటూ ఆ యువకుడు ప్రవర్తించిన తీరుపై హిందువులు మండిపడ్డారు. అయితే.. ఈ ఘటన తాజాగా జరిగిందో (లేక) ఎప్పుడో జరిగిన ఘటనకు సంబంధించిన దృశ్యాలా అనే విషయంలో స్పష్టత లేదు. ఇస్కాన్ లక్ష్యంగా ఇటీవల ఇలాంటి జాత్యంహకార చర్యలు పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తున్న అంశం. అమెరికా ఉతాహ్?లోని స్పానిష్ ఫోర్క్స్?లో ఉన్న ఇస్కాన్ రాధాకృష్ణ మందిరంపై కొందరు దుండగులు కాల్పులు జరిపిన సంగతి తెలిసిందే. భక్తులు, అతిథులు ఆలయంలో ఉన్న సమయంలో ఈ ఘటన జరిగింది. సుమారు 20 నుంచి 30 బుల్లెట్లు ఆలయం గోడల్లోకి దూసుకెళ్లాయి. అయితే.. భక్తులకు ఎలాంటి హాని జరగకపోవడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. ఈ కాల్పుల ఘటనను భారత్ తీవ్రంగా పరిగణించింది. ఈ ఘటనపై విచారణ జరిపి.. ఈ చర్యకు పాల్పడిన దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలని భారత్ అమెరికాకు స్పష్టం చేసింది.

## రష్యాలో నిమిషాల వ్యవధిలో రెండుసార్లు భూకంపం: సునామీ హెచ్చరిక జారీ




రష్యాలో ఆదివారం (జూలై20) రెండు భారీ భూకంపాలు వణికించాయి. రష్యాలోని కమ్చట్కా ప్రాంత తీరానికి సమీపంలో రిక్టర్ స్కేల్ 6.7 తీవ్రతతో, ఉత్తర పసిఫిక్ మహాసముద్రంలో 7.4 తీవ్రతతో వరుసగా అనేక శక్తివంతమైన భూకంపాలు సంభవించాయని జర్మన్ రీసెర్చ్ ఫర్ జియోసైన్సెస్ ,యునైటెడ్ స్టేట్స్ జియోలాజికల్ సర్వే ఈ భూకంపాలను ధృవీకరించాయి.
సునామీ హెచ్చరిక: పసిఫిక్ సునామీ వార్నింగ్ సెంటర్ రష్యాలోని కమ్చట్కా ద్వీపకల్పంతో పాటు హవాయికి కూడా సునామీ హెచ్చరిక జారీ చేసింది. భూకంప కేంద్రానికి 300 కిలోమీటర్ల పరిధిలో ప్రమాదకరమైన సునామీ తరంగాలు సంభవించే అవకాశం ఉందని USGS హెచ్చరించింది.
ప్రాథమిక భూకంప డేటా ఆధారంగా..భూకంప కేంద్రం ప్రాంతంలో భారీగానే విధ్వంసం జరిగి ఉండొచ్చని అంచనా వేస్తున్నారు..అయితే ప్రాణ నష్టం లేదా ఆస్తి నష్టానికి సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఇటీవల కాలంలో రష్యాలో ఇదే అతిపెద్ద భూకంపం అని తెలుస్తోంది.

# రష్యాలో భారీ భూకంపం.. సునామీ హెచ్చరికలు

- మొదటి పేజీ తరువాయి
నగరానికి 144 కిలోమీటర్ల దూరంలో పసిఫిక్ మహాసముద్రంలో భూకంప కేంద్రం ఉన్నట్లు అధికారులు గుర్తించారు. అంతకుముందు దాదాపు గంట వ్యవధిలోనే ఈ ప్రాంతంలో ఐదు భూకంపాలు నమోదైనట్లు యూఎస్‌జీఎస్ తెలిపింది. వీటిలో 7.4 తీవ్రతతో కూడిన భూకంపం వల్ల సునామీ వచ్చే అవకాశం ఉన్నట్లు హెచ్చరించింది. దీంతో కమ్చట్కా ద్వీపకల్పానికి పసిఫిక్ సునామీ హెచ్చరికల కేంద్రం సునామీ హెచ్చరికలు జారీ చేసింది. అయితే, ఆస్తినష్టం, ప్రాణనష్టం గురించి ఇప్పటివరకు ఎలాంటి సమాచారం అందలేదు. ముందు జాగ్రత్తగా పౌరులు సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాల్సిందిగా అధికారులు సూచించారు.

# రాహుల్ సిప్లిగంజ్ కు సీఎం రేవంత్ రూ. కోటి బహుమతి

- మొదటి పేజీ తరువాయి
కు ప్రత్యేక అవార్డును ప్రకటించాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను ఆదేశించారు. ఈ నేపథ్యంలోనే బోనాల పండుగ సందర్భంగా రాహుల్ సిప్లిగంజ్ కు ముఖ్యమంత్రి రేవంత్ రూ. కోటి నగదు పురస్కారం అందజేశారు. సొంత కృషితో ఎదిగిన రాహుల్ సిప్లిగంజ్..
ఆర్ఆర్ఆర్ సినిమా కోసం పాడిన 'నాటు నాటు' సాంగ్ ఆస్కార్ అవార్డును గెలుచుకున్న విషయం తెలిసిందే. మార్చి 2023 లో జరిగిన 95వ అకాడమీ అవార్డుల వేడుకలో ఈ పాటను ప్రదర్శించారు.

## భారత్ మరో కీలక ఘనత... మలేరియా నివారణకు స్వదేశీ వ్యాక్సిన్

- మొదటి పేజీ తరువాయి
తక్కువగా ఉంటుందని పరిశోధనలు చెబుతున్నాయి. దీర్ఘకాల రోగనిరోధక శక్తిని అందిస్తుందని, ఈ వ్యాక్సిన్ సాధారణ గది ఉష్ణోగ్రత వద్ద 9 నెలలకు పైగా స్థిరంగా ఉంటుందని పరీక్షలు సూచిస్తున్నాయి. ఈ వ్యాక్సిన్‌ను లాక్టోకాకస్ లాక్టిస్ బ్యాక్టీరియా ఉపయోగించి తయారు చేశారు, ఇది వ్యక్తులను రక్షించడమే కాకుండా మలేరియా వ్యాప్తిని కూడా తగ్గిస్తుంది. ఐసీఎంఆర్ ఈ వ్యాక్సిన్ టెక్నాలజీని పరిశ్రమలకు, తయారీదారులకు నాన్–ఎక్స్‌క్లూజివ్ ఒప్పందాల ద్వారా లైసెన్స్ చేయాలని యోచిస్తోంది. దీని ద్వారా విస్తృత ప్రజారోగ్య ప్రయోజనాలను సాధించడం లక్ష్యంగా ఉంది. 'మేక్ ఇన్ ఇండియా' ఉద్దేశాన్ని నెరవేర్చే ఈ స్వదేశీ వ్యాక్సిన్, మలేరియా నిర్మూలనలో కీలక పాత్ర పోషిస్తుందని భావిస్తున్నారు. ప్రస్తుతం ఈ వ్యాక్సిన్ పరిశోధన, అభివృద్ధి దశలో ఉంది మరియు ఇంకా వాణిజ్య లేదా క్లినికల్ ఉపయోగం కోసం అందుబాటులో లేదు

# బీజేపీ హైకమాండ్ చెబితే ఎమ్మెల్యే పదవికి కూడా రాజీనామా చేస్తా

- మొదటి పేజీ తరువాయి
అమ్మవారిని దర్శించుకున్న రాజాసింగ్, అనంతరం మీడియాతో మాట్లాడారు. గోషామహల్ అంటే బీజేపీ అడ్డా అని, ఇక్కడ ఉప ఎన్నిక వచ్చినా తనకేమీ అభ్యంతరం లేదని చెప్పారు. ఎవరు పోటీ చేసినా తానేమీ బాధపడనని స్పష్టం చేశారు. అంతేగాకుండా, తాను ఏ పార్టీలోకి వెళ్లనని అన్నారు.

## చంద్రబాబు హయాంలో జరిగింది లిక్కర్ స్కాం.. ఇప్పుడు లిక్కర్ స్కాం అంతా ఉహాజనితమే



ఏపీలో లిక్కర్ స్కాం రాజకీయంగా ప్రకంపనలు రేపుతోంది. శనివారం ( జులై 19 ) వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి అరెస్టుతో అధికార కూటమి, ప్రతిపక్ష వైసీపీ మధ్య వార్ మరింత ముదిరింది. ఈ క్రమంలో మిథున్ రెడ్డి అరెస్ట్ పై స్పందించిన సజ్జల రామకృష్ణారెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు హయాంలో లిక్కర్ స్కాం జరిగిందని.. ఇప్పుడు లిక్కర్ స్కాం అంతా ఉహాజనితమేనని అన్నారు. ఈ కేసులో ఇప్పటివరకు ఎలాంటి ఆధారాలు లేవని.. కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే మిథున్ రెడ్డిని అరెస్ట్ చేశారని అన్నారు సజ్జల.చంద్రబాబు హయాంలో రూ. 40 వేలకు పైగా బెల్ట్ షాపులు పెట్టి మద్యం ఏరులై పారించారని అన్నారు సజ్జల. టీడీపీ నేతలే సిండికేట్ గా ఏర్పడి.. మద్యం షాపులు నడుపుతున్నారని అన్నారు. మద్యం కేసులో ఇప్పటికీ చంద్రబాబు నిందితుడిగా ఉన్నారని అన్నారు సజ్జల. లిక్కర్ స్కాం కేసులో A4 గా ఉన్న ఎంపీ మిథున్ రెడ్డిని శనివారం అరెస్ట్ చేశారు పోలీసులు.ఆదివారం ( జులై 20 ) మిథున్ రెడ్డిని కోర్టులో ప్రవేశపెట్టారు పోలీసులు. ఈ కేసుకు సంబంధించి శనివారం సిట్ విచారణకు హాజరైన ఎంపీ మిథున్ రెడ్డిని 6 గంటల విచారణ అనంతరం అదుపులోకి తీసుకున్నారు.ఈ కేసులో మిథున్ రెడ్డి కీలకమని భావిస్తోంది సిట్. ఇప్పటికే ఓసారి నోటీసులిచ్చి మిథున్ రెడ్డిని ప్రశ్నించిన సిట్ ఇవాళ రెండోసారి విచారణకు పిలిచి ప్రశ్నించింది. మిథున్ రెడ్డికి సంబంధించి చెందిన సంస్థలకు లిక్కర్ ముడుపులు వెళ్లినట్లు గుర్తించిన సిట్ ఆయనను అదుపులోకి తీసుకుంది. మిథున్ రెడ్డిని ఆదివారం కోర్టులో ప్రవేశపెట్టనున్నారు పోలీసులు.

# మరో వందేళ్లయినా ప్రజలతోనే- సమసమాజ స్థాపనే ధ్యేయం.

- ఇష్టాను సారంగా పొంగి తే పొయ్యిపాలే- స్థానిక సమరంలో అవసరమైతే ఒంటరి పోరు.
- ఖమ్మం కేంద్రంగా సిపిఐ శతజయంతి వేడుక.
- ప్రపంచ దేశాల నుండి తరలిరానున్న కమ్యూనిస్టు యోధులు.
- అంతా ప్రజలతో మమేకమై పనిచేద్దాం.
- కూనంనేని సాంబశివరావు




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై20,** కమ్యూనిజం అజరామరం అని, మనిషి మనుగడ ఉన్నంత వరకు కమ్యూనిస్టులు ఉంటారని, ఈ వందేళ్ల పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి సిపిఐ అనేక పోరాటాలు, త్యాగాలు చేసిందని, రాబోయే వందేళ్ల కూడా అనునిత్యం ప్రజాక్షేత్రం లోనే ఉంటామని సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. చుంచుపల్లి మండల 8వ మహాసభ ఆదివారం ఎన్ కె నగర్ లోని కమ్మ కళ్యాణ మండపంలో ఘనంగా జరిగింది.సభా ప్రాంగణం సిపిఐ జెండాలతో ఎరుపెక్కగా, మహాసభ ప్రారంభ సూచికగా అరుణపతాకాన్ని కూనంనేని
ఆవిష్కరించారు. సిహెచ్ మాధవరావు,పి రామచందర్, ఐదావత్ సుగుణ, తోట రాజు, పొలమూరి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సభలో కూనంనేని మాట్లాడారు. పేదలు, కార్మికులు, కర్షకుల కోసం పుట్టిన పార్టీ సిపిఐ అని, అధికారం ఉన్నా లేకున్నా సమసమాజ స్థాపనే ఏకైక లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. పూటకో పార్టీ మారి రోజుకో కండువా కప్పుకోవడం గొప్పేంకాదని, నమ్మిన సిద్ధాంతం కోసం కట్టుబడి ప్రజలకు మేలు చేసేందుకు పనిచేసే వారే నిజమైన నాయకులన్నారు. ఇప్పుడున్న కొన్ని రాజకీయ పార్టీలు బూర్జువా పోకడలతో అటువారు ఇటువారు అటు మారుతూ అధికారం కోసం వెంపర్లాడుతున్నారని యద్దేవా చేశారు. మేమే గెలిపించామంటూ కొందరు గొప్పలు పోతున్నారని, కానీ కమ్యూనిస్టులే లేకుంటే మీ పరిస్థితి ఏంటో వారే అర్థం చేసుకుంటే మంచిదన్నారు. తెప్పదాటిన తర్వాత దాన్ని తగులబెట్టే గుణం ఉన్న వారికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని, ఇష్టాను సారంగా పొంగి తే పొయ్యిపాలు కాక తప్పదన్నారు. ఇదే పరిస్థితి బిఆర్ఎస్ పార్టీకి పట్టిందని గుర్తు చేశారు. ప్రపంచం వ్యాప్తంగా 260 కోట్ల మంది ప్రజలు కమ్యూనిస్టుల పాలనలో ఉన్నారని, ప్రపంచ దేశాల్లో కమ్యూనిస్టు పార్టీయే అతి పెద్ద పార్టీ అని చెప్పారు. ఈ నెల 9న మోడి పాలనకు వ్యతిరేకంగా
దేశవ్యాప్త బంద్కు పిలుపునిస్తే 30 కోట్ల మంది రోడ్లమీదికి వచ్చారన్నారు. ఓట్ల కోసం డబ్బులు వెదజల్లుతూ ప్రజాస్వామ్యాన్ని నవ్వుల పాలు చేస్తున్నానరని, దామాషా పద్ధతిలో ఓట్లను లెక్కిస్తే ఎవ్వరి సత్తా ఏంటో తేలిపోతుందన్నారు. 1964వ సం. వరకు కమ్యూనిస్టులంతా కలిసే ఉన్నారని, ఆ తర్వాతే చీలికలువచ్చాయని, ఇకనైనా అంతా ఏకతాటిపైకి వస్తే రాజ్యం మనదే అన్నారు. కేంద్రంలోని బిజెపి సర్కార్ ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులను కాల్చి చంపుతున్నారని, 2026మార్చి 31 నాటికి దేశంలో మావోయిస్టుల లేకండా చేస్తామని చెప్పుకుంటూ హత మారుస్తున్నారని, మనిషిని చంపే హక్కు మీకు ఎవరిచ్చారని ప్రశ్నించారు. శాంతిచర్చలకు సిద్దమే అంటూ మావోయిస్టులు పలుమార్లు లేఖలు విడుదల చేసినప్పటికీ దానిని ప్రక్కకు నెట్టేసి అధికారం ఉందికదా అని నరహత్యలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా శాంతిచర్చలకు ఆహ్వానించి సామరస్య పూర్వక వాతావరణాన్ని తీసుకురావాలని కోరారు. తుపాకీ గొట్టం ద్వారా రాజ్యాధికారం రాదని, దీనిని కూడా సిపిఐ మావోయిస్టు పార్టీ దృష్టిలో పెట్టుకోవాలని సూచించారు. త్వరలో స్థానిక సమరం జరగనుంది. కొందరు అంతా తామే అంటూ ఎక్కువగా ఊహించుకుంటున్నారన్నారు. అయినప్పటికీ మంచి వాతావరణంలో ఎన్నికలు జరగాలని కమ్యూనిస్టులుగా కోరుకుంటున్నామని, ఆనాటి పరిస్థితులను బట్టి ఒంటరి పోరు చేసేందుకైనా సిపిఐ వెనుకాడదని చెప్పారు. గ్రామగ్రామా పార్టీని బలోపేతం చేస్తూ స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ సత్తా చాటేందుకు కలిసికట్టుగా పనిచేద్దామని పిలుపునిచ్చారు.
ఖమ్మం కేంద్రంగా శతజయంతి వేడుక ///- సిపిఐ శతజయంతి వేడుక 2026 డిసెంబర్ 26న ఖమ్మం
కేంద్రంగా కనీవినీ ఎరుగని రీతిలో జరగబోతోందని, కమ్యూనిస్టుల సత్తా ఏంటో కారుకూతలు కూసేవారికి చూపిస్తామన్నారు. ఈ వేడుకకు ప్రపంచ దేశాల వ్యాప్తంగా కమ్యూనిస్టు యోధులు తరలిరానున్నట్లు కూనంనేని తెలిపారు.
అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా మాట్లాడుతూ స్థానిక సంస్థల సమరానికి అంతా సిద్ధంగా ఉండాలన్నారు. సిపిఐ చరిత్రను ప్రజల్లోనికి తీసుకెళదామని, మనుష్యులంతా ఒక్కటే అని, అంతరాలు లేని సమాజమే కమ్యూనిస్టుల అంతిమ లక్ష్యమని ప్రజలకు చాటి చెబుదామన్నారు. పోరాటాలతో ఎరుపెక్కిన ఈ నెలలో సరికొత్త ఉత్సాహంతో ఎర్రజెండా రెపరెపలాడాలని పిలుపునిచ్చారు. కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్న మోడీ సర్కారు నమ్మె ద్వారా బుద్ధి చెప్పామని, ప్రజా క్షేత్రంలో తప్పుడు విధానాలు అనుసరించే వారికి సరైన సమయంలో ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. మావోయిస్టులపై పారా మిలటరీ బలగాను మోహరించి నరహత్యలు
చేయడం కాదని, మీకు చేతనైతే దేశంలో పేదరికం, అసమానతలు, అంతరాలు తొలగించాలని, అందరికీ అవసరమైన విద్యా, వైద్యం, మౌళిక సదుపాయాలు కల్పించాలన్నారు. ఇవేమీ చేతకాక విలువైన ఖనిజ సంపదను కారుచౌకగా కార్పోరేట్ల చేతుల్లో పెట్టేందుకు కుట్రలు చేస్తూ భరతమాత పేరు చెప్పుకుంటూ దేశానికి ద్రోహం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ మహాసభలో జిల్లా కార్యవర్గ సభ్యులు దుర్గరాశి వెంకటేశ్వర్లు, చంద్రగిరి శ్రీనివాసరావు, చలిగంటి శ్రీనివాస , చంద్ర నరేంద్ర కుమార్, చుంచుపల్లి మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళీ, జిల్లా సమితి సభ్యులు దమ్మాలపాటి
శేషయ్య, వంగా వెంకట్, గనగల్ల వీరస్వామి, వై.ఉదయ్ భాస్కర్, గెద్దాడు నగేష్, కంచర్ల జమలయ్య, బోనోత్ గోవింద్, బరిగల సంపూర్ణ, రమణమూర్తి, శ్రీశైలం, యాంద్ర మహేష్, ఎస్ నాగేశ్వరరావు, గుత్తుల సత్యనారాయణ, జకర్యతదితరులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ సింగరేణి ఉద్యోగి పోరండ్ల సైదులు మృతి పట్ల సంతాపం తెలిపిన కొత్వాల



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 20,**
కొత్తగూడెం సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి పోరండ్ల సైదులు అనారోగ్యంతో మరణించారు, ఆదివారం పాత పాల్వంచ లోని ఆయన స్వగృహంలో ఉంచిన భౌతిక కాయానికి రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు.
ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గంధమల్ల రాజయ్య,చారుగుండ్ల వెంకటేశ్వర్లు,వాసుమల్ల సుందర్రావు,బరిగడి దేవదానం, సాయిబాబు, లక్ష్మణ్,అక్కల సీతారాములు,కర్ణ తదితరులు పాల్గొన్నారు.

# మతసామరస్యానికి ప్రతీకలే ముస్లిం పండుగలు.

**-రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 20,** ముస్లిం సోదరులు ఎంతో పవిత్రంగా జరుపుకునే రంజాన్, బక్రీద్, మొహర్రం, పండుగలు మతసామరస్యానికి ప్రతికలు అని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాత పాల్వంచలో గత పది రోజులుగా నిర్వహించిన ముస్లింల పండుగ కౌడిపీరీల మహోత్సవం ముగింపు సందర్భంగా అన్నదానం నిర్వహించారు. పాత పాల్వంచ జండాల బజార్ సెంటర్లో ఆదివారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని కొత్వాల ప్రారంభించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ అన్ని మతాల సారాంశం ఒక్కటేనని ప్రతి ఒక్కరూ పరోపకారంతో తోటి వారికి సహాయపడాలన్నారు.
ఈ కార్యక్రమంలో పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న,కౌడిపీరీల ఉత్సవాల నిర్వాహకులు బాబుమీయ, అజ్మత్ అలీ, యాకుబ్ అలీ, గుమ్మ వలి, జాకీర్, హఫీజ్, రహమత్ అలీ, యాసిన్ పాషా, మౌలాలి, పిల్లల ఆదినారాయణ, యాదయ్య, జానీ, ఇమామ్, తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా పాపకొల్లు గ్రామంలో శ్రీశ్రీశ్రీ కోట మైసమ్మ తల్లి దేవస్థానం ఆషాఢ మాస బోనాల పండుగ.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / జూలూరుపాడు ప్రతినిధి, ( సాయి కౌశిక్), జూలై 20,** జూలూరుపాడు మండలం పాపకొల్లు గ్రామంలో శ్రీ శ్రీ కోట మైసమ్మ తల్లి దేవస్థానం నందు ఆషాడ మాస బోనాల పండుగ సందర్భంగా ఉదయం 7 గంటల మామిడి తోరణాలంకరణ కార్యక్రమం మరియు 8 గంటల నుంచి 9 గంటల వరకు అమ్మవారి ప్రీతిగా పురహితులచే ప్రత్యేక అభిషేక కార్యక్రమాలు మధ్యాహ్నం 12 గంటలకు అమ్మవారికి బోనాలు సమర్పించారు. పాపకొల్లు పరిసర ప్రాంత భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ప్రీతిగా గ్రామ కూడల్లో బొడ్రాయి బోనాలు సమర్పించి డప్పు వాయిద్యాలతో అమ్మవారికి నైవేద్యం సమర్పించడం జరిగింది అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లే మరియు కోళ్లు మేకలు భక్తులు తమ తమ మొక్కులు చెల్లించుకున్నారు గ్రామ ప్రజలు పాడి పంట సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారికి మనస్పూర్తిగా మొక్కులు చెల్లించుకున్నారు ఈ కార్యక్రమంలో కోట మైసమ్మ తల్లి భక్తి బృందం పాల్గొన్నారు.

# టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి (వెంకటేష్),జూలై 20** ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య శనివారం హైదరాబాద్ గాంధీభవన్ లో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనతో పాటు బయ్యారం సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, గార్ల సింగిల్ విండో చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి భూక్యా ప్రవీణ్ నాయక్, కొత్తగూడెం కాంగ్రెస్ పార్టీ నాయకులు వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# హాలో వికలాంగ్, వృద్ధులు, వితంతులు.. ఛలో కొత్త గూడెం


- ఈ నెల 24న కొత్తగూడెం ఫంక్షన్ హాల్.
- భద్రాచలం రాజుపేట కాలనీ లో గ్రామ వాసులకు పింఛన్ పెంపు దల ఉద్యమం గురించి ఆగస్టు 13 చలో హైదరాబాద్ తరలి రావాలి
- గుండె సుహాసిని మాదిగ. మహిళా మండలి అధ్యక్షురాలు
- సీనియర్ నాయకులు కనుకు శ్రీనివాస్ మాదిగ బొక్క రాంబాబు



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 20,** అధికారంలోకి రాగానే వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు కొరకు పెన్షన్ పెంపును అమలు చేస్తాను అని మాట ఇచ్చి 19 నెలలుగా మోసం చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై యుద్ధానికి సిద్ధం కండిఅంటూ గ్రామ కమిటీ వేశారు. అందరూ ఈనెల 24న ఫంక్షన్ హాల్ లో మహా గర్జన సన్నాహక సమావేశం నిర్వహించబడుతుంది. కావున ప్రతి ఒక్క వికలాంగులు వృద్ధులు, వితంతువులు ఒంటరి మహిళలు ఆసరా పెన్షన్ దారులులి పాల్గొని సభను విజయవంతం చెయ్యండి.
ఈ కార్యక్రమం లో గ్రామ అధ్యక్షురాలు సముద్రల బుజ్జి. ఉపాధ్యక్షురాలు కేసుపాక లక్ష్మి. ప్రధాన కార్యదర్శి కడారి నాగలక్ష్మి. ప్రచార కార్యదర్శి గడ్డం అదేమ్మ. కార్యవర్గ సభ్యులు కేసుపాక దుర్గ. కులపాకుల ఆదిలక్ష్మి.ఉష. బేగం తదితరులు పాల్గొన్నారు

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో

- ప్రభుత్వ విప్పుఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :** ఆత్మకూరు మండల కేంద్రంలో పద్మశాలి కుటుంబానికి చెందిన కొండా ఆనంద్ మృతి చెందారు . మరణ వార్తను తెలుసుకున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు . మృతుని కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని అన్నారు . మృతుడు కొండా ఆనంద్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి అండగా ఉంటానని మాట ఇచ్చిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కి పద్మశాలి సంఘం అధ్యక్షులు తౌర్ర విష్ణు ధన్యవాదాలు తెలిపారు .

# ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు ఆత్మకూర్ యం మండల పర్యటనలో ఇంద్రమ్మ ఇండ్లపై పై ప్రశ్నించిన బీజేపీ నాయకులు



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :** ఆత్మకూరు గ్రామంలో హిందూ దేవాలయాల ముందు ప్రభుత్వ భూమిలో చెరువు శిఖంలో ఇందిరమ్మ ఇల్లుకు ఎలా అనుమతి ఇస్తారని నిలదీసిన బీజేపీ నాయకులు చెరువులలో శిఖంలో కూడా ఇందిరమ్మ ఇల్లు కట్టుకోవచ్చని ప్రభుత్వ భూములు ఎక్కడైనా పర్మిషన్ లేకుండా ఇంద్రమ్మ ఇల్లు కట్టొచ్చని ఊర్లో లేని వారు స్థానికేత్రులు ప్రభుత్వ భూమిలో ఇంద్ర మిల్లు పర్మిషన్ లేకుండా కట్టుకోవచ్చని కాంగ్రెస్ ప్రభుత్వం సాధ్యం అని సమాధానం చెప్పిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నవారు మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి బండారు సత్యనారాయణ బీజేవైఎం మండల పార్టీ అధ్యక్షులు పైల ప్రశాంత్ బీజేవైఎం నాయకులు మజ్జిగ నరేష్ బిజెపి నాయకులు యాస వెంకట్ రెడ్డి లోడి మహేష్ గడ్డం స్వామి తదితరులు పాల్గొన్నారు

# ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిదభిక్షమయ్య గౌడ్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి

**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :** శ్రీ గౌరవనీయులు ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ జన్మదిన వేడుకలు సందర్భంగా ప్రజలు సుఖ సంతోషాలు ఆరోగ్యం గా ఉండాలని వర్షాలు సరి అయిన టైంలో కు రవాలని ప్రజలే దేవుళ్ళు అని మాజీ ఎమ్మెల్యే కొనియాడారు రాబోయే స్థానిక ఎలక్షన్లో బి ఆర్ ఎస్ ను అత్యధికంగా మెజార్టీతో గెలిపించాలని కోరినారు జన్మదిన శు భాకాంక్షలు తెలియజేసిన నాయకులు కార్యకర్తలు



# తల్లాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా ఎండీ బహుదూర్ ఎన్నిక..


**24న వైరాలో జరిగే టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా సభను జయప్రదం చేయాలి..**





**తల్లాడ/ జులై 20 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:** తల్లాడ ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షులుగా సీనియర్ జర్నలిస్ట్ ఎండీ బహుదూర్ ఎన్నికయ్యారు. ఆదివారం తల్లాడలో జరిగిన జర్నలిస్టుల సమావేశంలో ఆయనను అధ్యక్షులుగా ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా బహుదూర్ మాట్లాడుతూ ఈనెల 24వ తేదీన వైరాలో జరిగే టియు డబ్ల్యూజే (ఐజేయు) జిల్లా మహాసభలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సభకు ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డితో పాటు జిల్లా మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం జిల్లాలో ఉన్న ఎమ్మెల్యేలు హాజరవుతారని వెల్లడించారు. జర్నలిస్టులు ఐక్యతగా ఉండి జయప్రదం చేయాలని కోరారు. అనంతరం నూతన అధ్యక్షులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు దాసరి శ్రీనివాసరావు, కె సురేందర్ రెడ్డి, గొడ్ల బాబురావు, దేవబత్తిని సీతారాములు, ఇస్నపల్లి శ్రీనివాసరావు, కొత్తపల్లి విజయ్, నారపోగు ప్రసాద్, గొల్లమందల ప్రేమ్ కుమార్, గొడ్ల నరసింహారావు, బోనాసీ శ్రీనివాసరావు, రేగళ్ల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ఎన్ ఎస్ యు ఐ. ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య గారికి వినతిపత్రం అందజేత



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ %ౘ% ఆలేరు శాసన సభ్యులు శ్రీ బీర్ల ఐలయ్య గారికి, ఎన్ ఎస్ యు ఐ ,ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేయబడింది. ఈ సందర్భంగా విప్ గారు సానుకూలంగా స్పందించారు.

ఈ కార్యక్రమంలో. ఎన్ ఎస్ యు ఐ ,మండల అధ్యక్షుడు యాస సుభాష్, పట్టణ అధ్యక్షుడు లోడి మహేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి తొండల అనిల్ కుమార్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిత్తర్ల అనిల్, జిల్లా ప్రధాన కార్యదర్శి మోలుగూరీ రాజు, రాచమల్ల ప్రసాద్, చేపూరి సోమేశ్వర్ సాయి,బీసు భాస్కర్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.ౘ

## శ్రీ మహంకాళి అమ్మవారినీ దర్శించుకున్న సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి

- అమ్మ మహంకాళి ఆశీస్సులు
- మండల ప్రజలపై ఉండాలి





**జూలై ( సీ కే న్యూస్) చేగుంట** :చేగుంట మండల కేంద్రంలో ఆదివారం నాడు ఆషాడం మాసం సందర్భంగా చేగుంటలోని శ్రీశ్రీశ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాల భాగంగా ఆలయాల కమిటీ ఆహ్వానం మేరకు అమ్మవారిని మన ప్రియతమ నాయకులు లిదుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్న దర్శనం చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ వారితో పాటు ఆలయాల కిమిటి సభ్యులు, మండల కాంగ్రెస్ పార్టీ కమిటీ సభ్యులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మండల యువజన కాంగ్రెస్ కమిటీ సభ్యులు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు, వివిధ హెూదా ఉన్న నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి సహాయనిధి, నీరు పేదలకు వరం, దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి



**జులై 20 (సీకే న్యూస్ ) చేగుంట:** చేగుంట మండల్ పొలంపల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబలకు ముఖ్యమంత్రి సహాయనిధి, మంజూరు అయినవి సుమారు 76,000/- వేల రూపాయల విలువగల రెండు చెక్కులను పొలంపల్లి గ్రామానికి చెందిన లబ్ధిదారులకు అందజేశారు.

ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి, మాట్లాడుతూ, నిత్యం,ప్రజా సంక్షేమం, దుబ్బాక నియోజకవర్గ అభివృద్దె ధ్యేయంగా నా వంతు కృషి చేస్తానని వారు తెలిపారు ఆపదలో ఉన్న ఎంతోమంది నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధిని మంజూరు చేయించి నిరుపేదలకు ఆత్మబంధువుగా నిలిచారని అన్నారు. అనారోగ్య సమస్యతో సతమవుతున్న వారికి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి పేదల పెన్నిధి అని అన్నారు.

ఈ కార్యక్రమంలో చేగుంట మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, ఉపాధ్యక్షులు గ్రామ అధ్యక్షులు ఉపాధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఇందిరమ్మ కమిటీ సభ్యులు,లబ్ధిదారుల కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చివరి శ్వాస వరకు ప్రజల కోసమే పని చేస్తా..మాజీ ఎమ్మెల్యే కందాళ.

- తిరుమలయపాలెం మండలంలో కందాళ విస్తృత పర్యటన.
- రాజారం గ్రామం నుంచి 40కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బీఆర్ఎస్ లోకి చేరికలు.
- అనారోగ్యంతో బాధపడుతున్న వారికి పరామర్శలు, పలకరింపులు.
- గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిచ్చిన మాజీ ఎమ్మెల్యే.



**తిరుమలాయపాలెం/సి కె న్యూస్/ జూలై 20.** చివరి శ్వాస వరకు ప్రజల కోసం పనిచేస్తానని మాజీ ఎమ్మెల్యే కంధాళ ఉపేందర్ రెడ్డి అన్నారు. తిరుమలాయపాలెం మండల పర్యటనలో భాగంగా కందాళ క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో రంగాపురం బాలకృష్ణ గౌడ్ అధ్యక్షత వహించగా యువ నాయకుడు బాణాల వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నుంచి 40 మంది కుటుంబ సభ్యులకు బీఆర్ఎస్ కండువాలు కప్పి కంధాళ సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు.ప్రతి ఒక్క పేద ప్రజలకు అండగా నేనున్నానట్టు భరోసా కల్పించారు. తిరుమలాయపాలెం మండలం బచ్చోడు గ్రామానికి చెందిన జక్కుల యాదగిరి కంటి ఆపరేషన్ చేసుకొని విశ్రాంతి తీసుకుండటంతో పరామర్శించారు. జూపెడ గ్రామంలో మట్టే ఉపేందర్ తండ్రి ఈదయ్య ఇటీవల మరణించడంతో ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం రాజారం గ్రామంలో పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరిక సందర్భంగా వారికి బీఆర్ఎస్ కండువాలు కప్పి సాధారంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా కందాల గ్రామాల్లో పలువురిని పలకరిస్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే కందాళ వెంట బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు భాష బోయిన వీరన్న బోడ మంచ నాయక్ దేవరం దేవేందర్ రెడ్డి సొసైటీ వైస్ చైర్మన్ చామకూరి రాజు కొప్పుల ఉపేందర్ రెడ్డి, కంధాళ క్రాంతి కుమార్,కోప్పుల మధుసూదన్ రెడ్డి పరికపల్లి చంద్రశేఖర్ రంగాపురం బాలకృష్ణ గౌడ్ ఆర్మీ రవి ఆలు దాసు ఆంజనేయులు బోడ బుజ్జి ఆలస్యం నాగేశ్వరరావు వంచర్ల సత్యనారాయణ రెడ్డి పుల్లూరు ప్రశాంత్ బానోత్ మల్లికార్జున్ బానోత్ మల్సూర్, మాజీ సర్పంచ్ నిమ్మల వెంకటరెడ్డి, నిమ్మల నర్సిరెడ్డి, తిప్పారెడ్డి లక్ష్మారెడ్డి, ఇందుర్తి శ్రీనివాసరెడ్డి, ఇందుర్తి రామ్ రెడ్డి, దొడ్డ స్టాలిన్ రెడ్డి,మట్టే సందీప్, మట్టే నాగరాజు, మట్టే మహేష్, మట్టే ఉపేందర్, కనకం గురుమూర్తి, మట్టే వీరస్వామి, మట్టే సత్యం,సంపంగి గణేష్, సంపంగి శ్రీనివాస్, మట్టే రాంబాబు, బొల్లికొండ శేఖర్, బొల్లికొండ రమేష్,మట్టే సుదర్శన్,బానోత్ శ్రీనివాస్,వీరబోయిన మౌనిక శ్రీనివాస్,అన్నం లింగారెడ్డి, గుండెబోయిన గంగయ్య, బాణాల మధుసూదన్ రెడ్డి వరిగడ్డి వీరన్న నిమ్మల హరీష్ పెద్ద గొల్ల లింగన్న తదితరులు పాల్గొన్నారు.


## మీతో మీరే పోటీ పడాలి...

- సమాజంలో ఉన్నత స్థాయికి చేరేందుకు ఎన్నో అవకాశాలు ఉన్నాయి
- ప్రతి ఒక్కరిలో ఏదో ఒక ప్రతిభ ఉంటుంది.. దానిని మీరే గుర్తించాలి
- జిల్లా అటవి అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్
- సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ అధ్వర్యంలో తలసేమియా చిన్నారులకు నోట్ బుక్స్, మందులు, బ్యాగులు పంపిణీ
- అర్బన్ అటవి పార్క్‌లో చిన్నారులతో కలిసి మొక్కలు నాటిన డీ. ఎఫ్. ఓ



**సికె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం :** సమాజంలో ఉన్నత స్థాయికి ఎదగాలంటే పక్కవారితో పోటీ పడకూడదని మీకు మీరే పోటీ పడాలని.. మీలో ఉన్న ప్రతిభను గుర్తించి దానికి అనుగుణంగా సాధన చేయాలని జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ అన్నారు. ఆదివారం ఖమ్మం అర్బన్ వెలుగుమట్ల అటవీ పార్కులో సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో తలసేమియా చిన్నారులకు నోట్ పుస్తకాలు, ప్యాడ్స్ , మందులు, జ్యూట్ బ్యాగులు ఉచితంగా పంపిణీ చేశారు. అంతకుముందు అర్బన్ పార్క్ లో చిన్నారులతో కలిసి వనమహోత్సవంలో డీఎఫ్ఓ సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ మొక్కలను నాటారు. ఈ సందర్భంగా డిఎఫ్ఓ మాట్లాడుతూ చిన్ననాటి నుండి తన తండ్రి తనను ప్రోత్సహించేవాడని, తనలోని ప్రతిభను గుర్తించుకునేందుకు తనలో స్ఫూర్తిని నింపాడని అన్నారు. తన తండ్రిలో ఉన్న పాజిటీవ్ ఆలోచనలే తనను ఈ స్థాయికి చేర్చాయని అన్నారు. అలాగే ప్రతి తల్లిదండ్రి నెగిటీవ్ ఆలోచనలతో కాకుండా పాజిటీవ్‌గా ఆలోచనలు చేయాలన్నారు. అప్పుడే పిల్లలు ఏ లక్ష్యాన్ని అయినా సాధించగలరని అన్నారు. పిల్లల్లో ఉన్న వ్యాధిని చూడవద్దని, వారిలో ఉన్న ప్రతిభను గుర్తించి అందుకు అనుగుణంగా వారిని సిద్ధం చేయాలని సూచించారు. సమాజంలో ఐదవ ఫిల్లర్‌గా సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థలాంటి సంస్థలు ఉన్నాయని, ఈ సంస్థ ప్రభుత్వం నుండి వచ్చే సాయం కోసం ఎదురు చూడకుండా పిల్లలకు సాయం చేయడం అభినందనీయమని అన్నారు. అర్బన్ పార్క్ పిల్లల కోసం ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ పార్క్‌లో పిల్లలు సెలవు రోజుల్లో సరదాగా గడపవచ్చని అన్నారు. సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఫౌండర్ అనిత మాట్లాడుతూ తలసేమియా చిన్నారులకు అటవీ శాఖ అధికారులు అండగా నిలబడడం సంతోషంగా ఉందన్నారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా రక్తదానం చేసి తమ పిల్లల్లో ధైర్యం నింపారని అన్నారు. ఒక రోజు అర్బన్ అటవీ పార్క్‌లో పిల్లలు సరదాగా గడిపేలా అధికారులంతో కలిసి చేసిన ఏర్పాట్లకు కృతజ్ఞతలు తెలిపారు. 50 మంది చిన్నారులకు మమత మేడమ్ ఉచితంగా నోట్‌బుక్స్, ప్యాడ్స్ అందించారని, అటవీ అధికారులు భోజనాలు ఏర్పాటు చేశారని, ఇలా దాతలు ముందుకు వచ్చి సహాయం చేయడం ద్వారా చిన్నారులు నిశ్చింతగా ఉంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్‌వో నాగేశ్వరరావు, సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఉపాధ్యక్షురాలు పి.పావని, పి.ఉదయ్ భాస్కర్, పి.రవిచందర్, పర్యావరణ అవార్డు గ్రహీత అరుణ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి కనుల పండుగ



**జూలై 20 (సీ కే న్యూస్) చేగుంట/** చేగుంట మండల కేంద్రంలోని శ్రీ శ్రీ మహంకాళి అమ్మవారి బోనాల జాతర ఎంతో రంగ రంగ వైభవంగా ఘనంగా జరిగింది వివిధ గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పెద్ద ఎత్తున పాల్గొని, చేగుంట గ్రామ ప్రజలు తమ బోనాలతో పోతరాజులతో ప్రత్యేక నృత్యాలతో అమ్మవారి వద్దకు వచ్చి మొక్కులు చెల్లించి ప్రత్యేక పూజలు చేసి అమ్మవారికి భక్తిశ్రద్ధలతో ఒడి బియ్యం పోసినారు. అలాగే అమ్మవారిని దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి, ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తిశ్రద్ధలతో దర్శించి అమ్మవారి కృపకు పాత్రులు అయినారు. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ చేగుంట మండల ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, చేగుంట గ్రామం తో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అందరూ ఎల్లప్పుడూ సుఖసంతోషాలతో ఉండాలని పాడిపంటలు సరిగ్గా పండాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చేగుంట చేగుంట మండల కాంగ్రెస్ నాయకులు అందరూ పాల్గొన్నారు. అలాగే తొట్టెల ఊరేగింపు జాతర కార్యక్రమాలు చేపట్టారు. అమ్మవారి బోనాల జాతర కార్యక్రమం ఆలయ కమిటీ చైర్మన్ ఉసికె శ్రీనివాస్, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు

## మునిగేపల్లి గ్రామం నుంచి 30 కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరిక



**సికే న్యూస్ ప్రతినిధి:**ఖమ్మం జిల్లా కూసుమంచి మండలంలోని మునిగేపల్లి గ్రామంలో రాజకీయ పరిణామాలు ఊహించని మలుపు తిరిగాయి

గ్రామంలోని సుమారు 30 కుటుంబాలు బీఆర్ ఎస్ పార్టీకి గుడ్‌బై చెబుతూ కాంగ్రెస్ పార్టీలో చేరాయి...

గత బిఆర్ఎస్ పార్టీ హయాంలో మునిగేపల్లి గ్రామం అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టక పోవడంతో...

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాలేరు నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత గ్రామంలో...

ఇందిరమ్మ ఇల్లు 1,2 విడతలుగా - 20 మంజూరు

దాదాపు 40 లక్షల రూపాయలతో గ్రామ అంతర్గత సిసి రోడ్లు... తల్లంపాడు నుండి రాజేశ్వరపురం వయా బోదులబండ వరకు డబుల్ రోడ్డు...

ఎస్సీ కమ్యూనిటీ హాల్ పూర్తి చేసేందుకు సుమారుగా 10 లక్షలు నిధులు మంజూరు... మునిగేపల్లి కాలనీ నందు ఇళ్లపైనున్న 11 కెవి విద్యుత్ లైన్లు మార్పు... పేదలకు ఎంతో అవసరమైన రేషన్ కార్డులు మంజూరి... 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు... మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం... గ్రామ అభివృద్ధిలో భాగంగా అలాగే రైతులకు ఉపయోగపడే దొంగ వాగు రోడ్ మరియు మునిగేపల్లి వెంకట్రాంపురం వరకు తారు రోడ్డు మంజూరి చేయాలని అభ్యర్థించారు.. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రం వ్యాప్తంగా చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలకు అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులమై కాంగ్రెస్ పార్టీలో ఈరోజు జాయిన్ కావడం జరిగింది... బొమ్మగాని శివయ్య తెలిపినారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు తుంబురు దయాకర్ రెడ్డి సమక్షంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు జొన్నలగడ్డ రవికుమార్ రామ శ్రీను ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు సైదులు అధ్యక్షతన ఈ కుటుంబాలు అధికారికంగా పార్టీలో చేరగా, స్థానిక నాయకులు రామ నాగేశ్వరరావు రామ వీరభద్రం అప్పగాన్ని రామ్మూర్తి గుగ్గిళ్ళ మోహన్ గుగ్గిళ్ళ బొందయ్య స్వాగతం పలికారు. గ్రామ అభివృద్ధిపై బీఆర్ ఎస్ వైఫల్యమే ఈ మార్పుకు ప్రధాన కారణమని నాయకులు వ్యాఖ్యానించారు. ఈ చేరికలు మండల రాజకీయ సమీకరణాల్లో మార్పునకు దారితీస్తాయి...

## కాంట్రాక్టు కార్మికులకు పని కల్పించాలని జిఎం ఆఫీస్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయండి

- 30 సంవత్సరాలుగా పనిచేస్తున్న సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు ఇల్లందులో ఉపాధి లేదు
- కాంట్రాక్ట్ లేబర్ మ్యాన్యువల్ రేట్లు పెంచాలి

**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి (వెంకటేష్ ), జూలై 20,**ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టి యు సి ఐ, రాష్ట్ర మహాసభల సందర్భంగా, కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, అన్ని రకాల కాంట్రాక్టు కార్మికులకు పర్మనెంట్ చేయాలని, రంగాల వారీగా ఆయా అధికారులకు వినతి పత్రాలు ఇస్తూ జిల్లా కేంద్రంలో ఈనెల 31న ప్రదర్శన ధర్నాలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ పిలుపులో భాగంగా ఇల్లందు సింగరేణిలో కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 21 న జిఎం ఆఫీస్ వద్ద జరుగు ధర్నాను జయప్రదం చేయాలని రాష్ట్ర అధ్యక్షులు పిలుపునిచ్చారు.

ఈరోజు చంద్ర కృష్ణమూర్తి (ఎల్లన్న) మెమోరియల్ ట్రస్టు భవనంలో, మూడ్ బాలు చౌహన్ అధ్యక్షతన బ్రాంచ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ బ్రాంచ్ కమిటీ సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ యాకుబ్ షావలి ఇల్లందు ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు బ్రాంచి కార్యదర్శి కొత్తపల్లి రఘు పాల్గొని మాట్లాడుతూ సింగరేణిలో 30 ఏళ్ల నుంచి పనిచేస్తున్న సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు నేడు ఉపాధి లేక రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇల్లందు డివిజన్లోని కేఓసి సోలార్ రైల్వేసైడింగ్ జెకె సివిల్ రోడ్ క్లీనింగ్ తదితర టెండర్లను మ్యాన్ పవర్ తగ్గించి పంపడం వల్ల కార్పొరేట్ నుంచి టెండర్లు తిరిగి వస్తున్నాయి తద్వారా కార్మికులకు టెండర్ అయిపోయిందని అధికారులు చెబుతుండడం వల్ల ఈరోజు కార్మికులు ఇంతకాలం సింగరేణి మీద ఆధారపడి చాలీచాలని వేతనాలతో పనులు నిర్వహిస్తూ టెండర్లు లేక రెండు మూడు నెలల నుండి ఎక్కడ పని దొరకక కుటుంబాలు పస్తులు ఉంటున్నాయి అన్నారు. వెంటనే అధికారులు జోక్యం చేసుకొని కార్మికులకు పని కల్పించాలని డిమాండ్ చేశారు. ఇల్లందు డివిజన్లోని లేబర్ సప్లై కాంట్రాక్టర్లకు 2014 నుండి, 2025 వరకు పాత %ూ=% ప్రకారం బిల్లులు చెల్లి,స్తున్నారని అన్ని రేట్లు పెరుగైయని కాంట్రాక్టర్ లేబర్ మ్యాన్యువల్ పెంచాలని వారు టెండర్లు వేయకుండా వారి యొక్క నిరసనను తెలియజేస్తున్నారని. ఇది న్యాయమైన సమస్యని వెంటనే ఈ కాంట్రాక్టు మ్యానువల్ రేట్లు పెంచే విధంగా సింగరేణి యాజమాన్యం చూడాలని అన్నారు. రేపు జరిగే జిఎం ఆఫీస్ ధర్నాను జయప్రదం చేయాలని సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వీరన్న రామకృష్ణ శీను హమీద్, అంజి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



'ఆపరేషన్ సిందూర్' పై చర్చ విషయంలో

# హస్తిన నుంచి కీలక అప్ డేట్!



ఆపరేషన్ సిందూర్, భారత్ – పాక్ కాల్పుల విరమణ, దీనిపై ట్రంప్ చేస్తోన్న వ్యాఖ్యలు, ఈ యుద్ధంలో భారత్ కు ఏమైనా నష్టం జరిగిందా, మొదలైన విషయాలపై పార్లమెంటులో చర్చ జరగాలని విపక్షాలు పట్టుబట్టిన సంగతి తెలిసిందే. దీనిపై పార్లమెంటును ప్రత్యేకంగా సమావేశపరచాలనే డిమాండ్ చేశాయి. ఈ సమయంలో హస్తిన నుంచి కీలక అప్ డేట్ వచ్చింది. అవును... ఈ నెల 21 (సోమవారం) నుండి ప్రారంభమయ్యే పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో ఆపరేషన్ సిందూర్ సహా పలు కీలక అంశాలపై చర్చలు జరపడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు అన్నారు. కేంద్రం ఏ అంశం నుండి దూరంగా ఉండదని, సభను సజావుగా నడపడానికి కట్టుబడి ఉందని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ రోజు కేంద్రం అఖిలపక్ష సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా ఉభయ సభల్లోని నేతలతో పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు సమావేశమయ్యారు. ఈ భేటీకి కేంద్ర మంత్రి, రాజ్యసభాపక్షనేత జేపీ నడ్డా అధ్యక్షత వహించారు. ఇక్కడ.. పహల్గాం ఉగ్రదాడి, ట్రంప్ కాల్పుల విరమణ వాదనలు, బిహార్ లో ఓటర్ల జాబితా వంటి అంశాలను ప్రతిపక్షాలు లేవనెత్తాయి. ఈ సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడిన కిరణ్ రిజిజు.. పార్లమెంటు నియమాలు, సంప్రదాయాలకు అనుగుణంగా సమావేశాల్లో అన్ని అంశాలను చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని.. ప్రతిపక్షాల లేవనెత్తే అంశాలపై తగిన విధంగా స్పందిస్తామని అన్నారు. అయితే... సమావేశాలు సజావుగా సాగడంలో ప్రభుత్వం, ప్రతిపక్షాల సమన్వయం అవసరమని పేర్కొన్నారు. ఇదే సమయంలో... ఈ వర్షాకాల సమావేశాల్లో 17 బిల్లులను ప్రవేశపెట్టడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, చర్చల సమయంలో అన్ని ప్రశ్నలకు సమాధానం ఇస్తుందని అన్నారు. ఈ అఖిలపక్ష సమావేశంలో 51 రాజకీయ పార్టీలు పాల్గొన్నాయి, 54 మంది సభ్యులు హాజరయ్యారు. దీంతో... ఈ సమావేశాన్ని నిర్మాణాత్మకంగా అభివర్ణించారు రిజుజు. అదేవిధంగా... జస్టిస్ యశ్వంత్ వర్మ అంశంపైనా కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు స్పందించారు. ఈ సందర్భంగా యశ్వంత్ వర్మపై అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టాలని కోరుతూ 100 మందికి పైగా ఎంపీలు సంతకం చేశారని, దీనిని ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లో ప్రభుత్వం ముందుకు తీసుకురావాలని యోచిస్తోందని తెలిపారు.

## ఇండియాలో గుజరాతీ బిలియనీర్లదే ఆధిపత్యం



భారతదేశ బిలియనీర్లలో గుజరాతీ వ్యాపారవేత్తల ఆధిపత్యం చర్చనీయాంశంగా మారింది. దేశ జనాభాలో కేవలం 5% మాత్రమే ఉన్న గుజరాతీలు, భారత బిలియనీర్లలో సగానికి పైగా వాటాను కలిగి ఉండటం ఆశ్చర్యం కలిగించే విషయం. ఇది గుజరాతీ సమాజం యొక్క ఆర్థిక దృక్పథం, వారి తిరుగులేని పారిశ్రామిక శక్తికి నిదర్శనం. ధీరూభాయ్ అంబానీ వంటి దిగ్గజాల నుండి గౌతమ్ అదానీ వంటి అంతర్జాతీయ సంస్థల అధినేతల వరకు, గుజరాతీ వ్యాపారవేత్తలు భారత ఆర్థిక రంగాన్ని తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించారు.

**వ్యాపార సంస్కృతి: గుజరాతీ జీవన విధానంలో అంతర్భాగం**

గుజరాత్ ఎప్పటినుంచో వ్యాపార, వాణిజ్య కార్యకలాపాలకు కేంద్ర బిందువుగా నిలిచింది. ఇక్కడి స్థానిక వ్యాపార సంప్రదాయాలు, కుటుంబ వ్యాపారాలపై గల లోతైన అవగాహన, వాటిని వృద్ధి చేయడంలో చూపిన దక్షత గుజరాతీలను ధైర్యవంతులైన, నష్టాలను భరించగల పారిశ్రామికవేత్తలుగా మార్చింది. వారి రక్తంలోనే వ్యాపారం జీర్ణించుకుపోయిందంటే అతిశయోక్తి కాదు. చిన్నప్పటి నుండే వ్యాపార మెళకువలను నేర్చుకోవడం, కాలానుగుణంగా మార్పులకు అనుగుణంగా తమ వ్యూహాలను మార్చుకోవడం వారి విజయానికి ప్రధాన కారణాలు.

**అంతర్జాతీయంగా విస్తరించిన వ్యాపార సామర్థ్యం**

గుజరాతీల వ్యాపార సామర్థ్యం దేశీయ మార్కెట్లకే పరిమితం కాలేదు. ప్రపంచవ్యాప్తంగా వలస వెళ్ళిన భారతీయులతో పాటు, గుజరాతీ వ్యాపార సంస్థలు అమెరికా, యూరప్, ఆఫ్రికా, మధ్యప్రాచ్యం వంటి ప్రాంతాల్లో తమదైన ముద్ర వేశాయి. వజ్రాల వ్యాపారం నుండి జౌళి పరిశ్రమ వరకు, ఫార్మా రంగం నుండి మౌలిక సదుపాయాల వరకు, గుజరాతీలు తమ వ్యాపార విస్తరణను ప్రపంచవ్యాప్తంగా కొనసాగించారు. ఇది వారి దూరదృష్టికి, ప్రపంచ మార్కెట్లను అందిపుచ్చుకునే నైపుణ్యానికి నిదర్శనం.

**రాజకీయ అనుసంధానం: వృద్ధికి అదనపు బలం**

గుజరాత్‌కు చెందిన ప్రముఖ నేత, ప్రస్తుత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వ్యాపార వర్గాలతో బలమైన సంబంధాలను కొనసాగిస్తున్న వ్యక్తిగా ప్రసిద్ధి చెందారు. ఆయన గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పటి నుండి ఈ అనుబంధాలు కొనసాగుతున్నాయి. ప్రధాని అయిన తర్వాత అవి మరింత బలోపేతం అయ్యాయి. ఈ సంబంధాలు గుజరాతీ పారిశ్రామికవేత్తలకు కేంద్ర రాజకీయ వ్యవస్థపై ప్రభావం చూపే అవకాశాన్ని కల్పించాయి. వ్యాపార అనుకూల విధానాలు, పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణం గుజరాతీ పారిశ్రామికవేత్తల విస్తరణను మరింత వేగవంతం చేశాయి.

**గుజరాతీ విజయ రహస్యం: బహుముఖీన ప్రజ్ఞ**

గుజరాతీల విజయాన్ని ఒకే కారకానికి ఆపాదించడం సరైంది కాదు. వారి లోతైన వ్యాపార విజ్ఞానం, కుటుంబ అనుసంధానం, రాజకీయ పరిచయాలు, అంతర్జాతీయ దృష్టికోణం – ఇవన్నీ కలిసి ఒక బలమైన పునాదిని ఏర్పరచాయి. వారిలోని పట్టుదల, రిస్క్‌లను స్వీకరించే తత్వం, కష్టపడే స్వభావం, నూతన ఆవిష్కరణలను అందిపుచ్చుకునే సత్తా వారిని విజయ శిఖరాలకు చేర్చాయి.

ఈ ఆధిక్యం దేశానికి ఒక ఆదర్శంగా మారుతోంది. వాణిజ్యపరంగా ఎదగాలనుకునే యువతకు గుజరాతీ వ్యాపారవేత్తలు మార్గదర్శకులుగా నిలుస్తున్నారు. భారత బిలియనీర్లలో గుజరాతీల ప్రాధాన్యత కేవలం గణాంకం మాత్రమే కాదు. అది శ్రమ, సాహసం, వ్యూహాత్మక ఆలోచనల ఫలితం. భారత ఆర్థిక రంగాన్ని మలుస్తున్న ఈ సామాజిక వర్గం ప్రభావం రానున్న రోజుల్లో మరింత పెరిగే అవకాశం ఉంది.

# జ్యోతిష్యం : జులై 21న మూడు యోగాలు.. శివకేశవులను పూజించాలి.. ఐశ్వర్యంవృద్ధి..కష్టాల నుంచి విముక్తి



జ్యోతిష్య శాస్త్రం ప్రకారం ఆషాఢ మాసం కామిక ఏకాదశి సోమవారం రోజున( జులై 21 ) వృద్ధి యోగం...సర్వార్థ సిద్ధి యోగం.... అమృతసిద్ధి యోగం.. అనే మూడు యోగాలు కలిసి ఏర్పడనున్నాయి. అందుకే ఆ రోజు ( జులై 21) అసాధారణమైనది శక్తివంతమైనది పవిత్రమైనదని పండితులు చెబుతున్నారు. ఆ రోజు ఏ దేవుడిని పూజించాలి.. ఈ యోగాలలో పూజించడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటో తెలుసుకుందాం...

జ్యోతిషశాస్త్రం ప్రకారం విశ్వావశునామ సంవత్సరం జులై 21 సోమవారం చాలా ప్రత్యేకమైన రోజు. ఆరోజు తిథి ఆషాఢమాసం కృష్ణపక్షం ఏకాదశి . పురాణాల ప్రకారం కామికా ఏకాదశి చాలా ప్రత్యేకంగా ఉండనుంది. ఇంకా జులై 21వ తేదీన మూడు శుభప్రదమైన, అరుదైన యోగాలు ఏర్పడుతున్నాయి. కామిక ఏకాదశి సోమవారం నాడు మూడు అరుదైన యోగాలు ఏర్పడినప్పుడు పరమేశ్వరుడిని పూజించాలని పండితులు చెబుతున్నారు.

జ్యోతిష్య శాస్త్రం ప్రకారం ఈ ఏడాది ( 2025) కామిక ఏకాదశి సోమవారం రోజు వృద్ధి యోగంతో పాటు అమృత సిద్ధి యోగం, సర్వార్థ సిద్ధి యోగం మూడూ ఉన్నాయి. ఆరోజున పరమేశ్వరుడిని పూజిస్తే ఆర్థిక శ్రేయస్సు, ఐశర్య వృద్ధి కలుగుతుందని పండితులు చెబుతున్నారు.

జ్యోతిష్య నిపుణులు తెలిపిన వివరాల ప్రకారం వృద్ధి యోగం శుభ కార్యాలకు చాలా అనుకూలంగా ఉంటుందట. ఈ యోగంలో చేసే పనులకు ఎలాంటి ఆటంకం ఉండదని పురాణాల ద్వారా తెలుస్తుంది.

సర్వార్థ సిద్ధి యోగంలో పరమేశ్వరుడిని కోరిన కోరికలు నెరవేరడానికి, పనిలో విజయం చేకూరడానికి శుభ యోగంగా భావిస్తారు. ఈ సమయంలో ప్రారంభించిన ఏ శుభ కార్యానికైనా అడ్డంకులు ఉండవు. విజయనానికి మార్గం సుగమమవుతుంది.

అమృత సిద్ధి యోగం.. అత్యంత పవిత్రమైనది... శక్తివంతమైనది. ఈ యోగంలో ఉన్నప్పుడు చేసే పనులు శుభ ఫలితాలను ఇస్తుంది. ఈ సమయంలో చేసే పూజలు వ్యక్తికి దీర్ఘాయువు, ఆరోగ్యం, శ్రేయస్సు కలుగజేస్తాయని నమ్మకం.

ఇక ఈ ఏడాది ( 2025) ఆషాడ మాసం కామిక ఏకాదశి సోమవారం రోజున వృద్ధి యోగం, అమృత సిద్ధి యోగం, సర్వార్థ సిద్ధి యోగం 3 యోగాలు కలిసి ఏర్పడటం వలన ఈరోజు చాలా శక్తివంతమైనదిగా, పవిత్రమైనదిగా భావిస్తారు. పూజలు, దోష పరిహారాలు చేస్తారు. ఈరోజు దోష పరిహారాలు పాటించడం వల్ల రెట్టింపు ఫలితాలు ఉంటాయని నమ్ముతారు.

**శివుడిని ఎలా పూజించాలి..**

బ్రహ్మముహూర్తంలో నిద్రలేచి కాలకృత్యాల అనంతరం.. పరమేశ్వరునికి అభిషేకం చేయాలి.

బిల్వ పత్రం, ఉమ్మెత్త, జమ్మి పత్రాలను వంటివి సమర్పించడం మంచిది.

ఓం నమః శివాయ అనే మంత్రాన్ని వీలైనన్ని ఎక్కువ సార్లు జపం చేయాలి.

శివ చాలీసా, రుద్రాష్టకం, మహామృత్యుంజయ మంత్రం పఠించడం విశేషమైన ఫలితాలను ఇస్తుంది.

దానధర్మాలు చేయడం వల్ల గ్రహ దోషాలు, ప్రతికూలతలు తొలగిపోతాయని చెబుతారు.

ఇక ఆ రోజు ఏకాదశి కాబట్టి లక్ష్మీనారాయణులను కూడా పూజించాలి

కామికా ఏకాదశి రోజున సూర్యోదయం కంటే ముందు నిద్ర లేచి తలస్నానం చేయాలి.

ఉతికిన బట్టలు వేసుకుని, ఇంట్లో పూజా గదిని శుభ్రమైన నీటితో శుభ్రం చేయాలి.

ఒక ఎర్రని వస్త్రంపై బియ్యంపై విష్ణుమూర్తి ఫోటో లేదా విగ్రహాన్ని ప్రతిష్టించాలి.

శ్రీహరికి పువ్వులు, తులసిదళాలను సమర్పించాలి.

పంచామృతం... గంగాజలంతో స్వామివారికి అభిషేకం చేయాలి.

స్వామికి పసుపు, చందనం, పసుపు రంగు పువ్వులు సమర్పించాలి.

ఆవు నెయ్యితో దీపారాధన చేసి, కామికా ఏకాదశి వ్రతం కథ, మంత్రాలను చదవాలి.

చివరగా హారతి ఇచ్చి పూజను ముగించాలి.

ఈరోజంతా ఉపవాసం ఉండాలి. మరుసటిరోజు ఉపవాసాన్ని విరమించాలి.

ద్వాదశి రోజు బ్రాహ్మణుడికి దక్షిణ.. స్వయంపాకం ఇవ్వాలి. ఆ తరువాతే ఉపవాస దీక్షను విరమించాలి.

కామిక ఏకాదశి రోజున శ్రీహరిని పూజించడం వల్ల పూర్వీకులు సంతోషిస్తారని, వారి అనుగ్రహం లభిస్తుందని చాలా మంది నమ్ముతారు. పూర్వీకుల ఆశీస్సులు పొందిన వ్యక్తి జీవితంలో సంపద, ఆనందం, శ్రేయస్సు కచ్చితంగా పొందుతారు. ఈ పవిత్రమైన రోజున పసుపు రంగు వస్తువులను దానం చేయడం శుభప్రదంగా పరిగణించబడుతుంది. అందుకే ఈరోజున మీ సామర్థ్యం మేరకు దానధర్మాలు చేయాలి.

# తెలంగాణలో 4 రోజులు కుండపోత వానలు.. సాయంత్రం హైదరాబాద్‌లో భారీ వర్షం.. ఈ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్



తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు జోరందుకున్నాయి. తొలకరి తర్వాత కొన్నాళ్లు మొహం చాటేసిన వానలు.. కాస్త ఆలస్యంగానైనా భారీగా కురుస్తున్నాయి. మొలిచిన పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన చెందుతున్న సమయంలో ఎట్టకేలకు వానలు కురుస్తున్నాయి. గత రెండు మూడు రోజులుగా కురుస్తున్న వానలు.. మరో నాలుగు రోజులు కొనసాగుతాయని వాతావరణ శాఖ (%×వీణ%) తెలిపింది. ఈరోజు( ఆదివారం జులై 20) భారీ వర్షాలకు ఛాన్స్ ఉందని వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. రేపు ఎల్లుండి భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించారు. ఇవాళ పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, హన్మకొండ, వరంగల్, మహబూబాబాద్, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. ఈ జిల్లాలకు ఎల్లో అలర్ట్స్ జారీ చేశారు. ఇక హైదరాబాద్ లోతేలికపాటి నుంచి మోస్తారు వర్షాలకు ఛాన్స్ ఉందని సూచించారు.

**(సోమవారం జులై 21) ఈ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్:**

ఆదిలాబాద్, కొమరం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, కరీంనగర్, హన్మకొండ, వరంగల్, మహబూబాబాద్, కామారెడ్డి, మెదక్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ఆరెంజ్ అలర్ట్స్ జారీ చేశారు.

**ఈ జిల్లాలకు ఎల్లో అలర్ట్:**

నిర్మల్, జగిత్యాల, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, సిద్ధిపేట, జనగాం, యాదాద్రి భువనగిరి, మేడ్చల్ మల్కాజిగిరి, సంగారెడ్డి, వికారాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్ నగర్, వనపర్తి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ఎల్లో అలర్ట్ జారీ చేశారు. తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఉరుములు మెరుపులు ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఉరుములు, మెరుపుల కారణంగా అక్కడక్కడ పిడుగులు పడే అవకాశం ఉన్నట్లు తెలిపారు అధికారులు. చేపల వేటకు వెళ్లేవాళ్లు.. రైతులు వర్షం వచ్చేముందే ఇళ్లకు చేరడం మంచిదని సూచించారు.

# రేవంత్ సంచలనం : తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేస్తే ఉద్యోగుల జీతం కట్!



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి తన విలక్షణమైన శైలితో వార్తల్లో నిలిచారు. ఈసారి ఆయన తీసుకున్న నిర్ణయం కేవలం సామాజికంగా స్ఫూర్తిదాయకంగా ఉండటమే కాకుండా ఎంతోమంది హృదయాలను హత్తుకుంది. తమ తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రకటించిన సీఎం, వారి జీతాల్లో కోత విధించేందుకు సంసిద్ధులయ్యారు.

**నిర్ణయం వెనుక ఉద్దేశ్యం**

"తల్లిదండ్రులను పట్టించుకోని పిల్లలు ఎంతటి ఉన్నత స్థాయిలో ఉన్నా, అది క్షమించరాని తప్పు," అని రేవంత్ రెడ్డి గారు స్పష్టం చేశారు. కుటుంబ విలువలను, సామాజిక నైతికతను పరిరక్షించడంలో ప్రభుత్వమే ముందుండి నడవాలని ఆయన బలంగా విశ్వసిస్తున్నారు. ఈ దిశగా తెలంగాణ ప్రభుత్వం ఒక కీలకమైన, చరిత్రాత్మకమైన నిర్ణయం తీసుకుంది.

**జీతం నుంచి నేరుగా తల్లిదండ్రుల ఖాతాలోకి..**

ఈ విప్లవాత్మక నిర్ణయం ప్రకారం.. తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసిన ప్రభుత్వ ఉద్యోగుల జీతం నుంచి నిర్దిష్ట శాతాన్ని నేరుగా వారి తల్లిదండ్రుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్నారు. తల్లిదండ్రుల నుండి అందిన ఫిర్యాదుల ఆధారంగా సమగ్ర విచారణ చేపట్టి, ఆరోపణలు నిజమని తేలితేనే ఈ చర్యలు తీసుకుంటారు. ఈ విధానం చట్టబద్ధంగా అమలు చేయడానికి అవసరమైన కొత్త నిబంధనలను, విధివిధానాలను రూపొందించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు.

**వృద్ధుల హక్కులకు బలం**

ఈ చర్య సమాజంలో వృద్ధులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వ దృష్టిని స్పష్టంగా తెలియజేస్తుంది. ఎన్నో కుటుంబాల్లో వృద్ధ తల్లిదండ్రులు పిల్లల నిర్లక్ష్యానికి, అనాదరణకు గురవుతున్నారు. ఇటువంటి సున్నితమైన అంశంపై ప్రభుత్వమే మొదటి అడుగు వేయడం, సమాజంలో ఒక సానుకూల మార్పు తీసుకురావడానికి సంకేతంగా మారుతోంది. ఇది వృద్ధుల హక్కులను పరిరక్షించడంలో తెలంగాణ ప్రభుత్వం నిబద్ధతను చాటి చెబుతోంది.

**ప్రజల నుండి అద్భుత స్పందన**

సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న ఈ నిర్ణయంపై సామాజిక మాధ్యమాల్లో ప్రశంసల వర్షం కురుస్తోంది. చాలామంది నెటిజన్లు ఇది ఎంతో అవసరమైన, సమయోచితమైన చర్యగా అభిప్రాయపడుతున్నారు. "ఇలాంటి నిర్ణయాలే మన కుటుంబ వ్యవస్థను, సంస్కృతిని కాపాడతాయి," అని పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న ఈ బోల్డ్ నిర్ణయం వృద్ధ తల్లిదండ్రులకు గొప్ప అండగా నిలుస్తుంది. ఇది తల్లిదండ్రుల పట్ల బాధ్యతను, గౌరవాన్ని నొక్కి చెబుతూ తెలంగాణను సామాజికంగా మరింత ప్రగతిపథంలో నడిపించే దిశగా సాగుతుంది. ఈ నిర్ణయం ఇతర రాష్ట్రాలకు కూడా ఆదర్శంగా నిలిచే అవకాశం ఉంది.

CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

## కళ్యాణమస్తు.. అస్తు.. మస్తు.. ఇక అంతేనా?

తెలంగాణలో కల్యాణలక్ష్మి పథకానికి ప్రభుత్వం అంపకాలు చేస్తున్నట్లు కనిపిస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లవుతున్నా ఇంత వరకూ కల్యాణ లక్ష్మి మాత్రం అమలు కాలేదు. షాదీ ముబారక్ ను కూడా గ్రౌండ్ చేయలేదు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తాము అధికారంలోకి వచ్చిన వెంటనే కల్యాణ లక్ష్మి పథకం కింద తులం బంగారంతో పాటు లక్ష రూపాయల నగదును ఇస్తామని ప్రకటించింది. ఇది తమ గ్యారంటీ అని చెప్పింది. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత మిగిలిన హామీలు అమలు చేస్తున్నా కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు మాత్రం అమలుకు నోచుకోవడం లేదు. దీనికి కారణం నిధుల కొరత అని చెప్పుకోవాల్సి ఉంటుంది.

**పేరును మారుస్తూ...**

అయితే కొన్ని రోజుల క్రితం మాత్రం తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కల్యాణ లక్ష్మి పథకం పేరును కల్యాణమస్తుగా మారుస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు మంత్రి పొన్నం ప్రభాకర్ పేరు మార్పుపై స్పష్టత నిచ్చారు. కల్యాణ మస్తు పథకాన్ని త్వరలోనే అమలు చేయడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఏడాది క్రితం చెప్పారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లను తమ ప్రభుత్వం కూడా కొనసాగిస్తుందని మంత్రి పొన్నం తెలిపారు. లక్ష రూపాయల నగదు ఇస్తామని చెప్పారు. తులం బంగారం గురించి కూడా నాడు మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించలేదు. కనీసం బడుగు, బలహీన , పేద వర్గాలకు కల్యాణమస్తు పథకం అమలు చేస్తారని అందరూ భావించారు.

**పెళ్లిళ్ల సీజన్ వెళ్లిపోతున్నా...**

వరసగా పెళ్లిళ్లు సీజన్లు పూర్తవుతున్నాయి. కానీ కల్యాణమస్తు పథకం మాత్రం ఇంత వరకూ అమలుకు నోచుకోలేదు. కల్యాణ లక్ష్మి పథకం కింద లక్ష రూపాయల నగదుతో పాటు తులం బంగారం కూడా ఇస్తామని ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. ఈ హామీ జనాల్లోకి అందులోనూ మహిళల్లోకి బాగా ప్రాచుర్యం పొందింది. మహిళలకు బంగారం అంటే అత్యంత ఇష్టం కావడంతో వారి బలహీనతను చూసి హామీని ఇచ్చారని అప్పట్లో బీఆర్ఎస్ కూడా కాంగ్రెస్ పై విమర్శలు చేసింది. అయితేనేం కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిరెండేళ్లు గడుస్తున్నా ఇంత వరకూ కల్యాణమస్తు, షాదీముబారక్ పథకాలను మాత్రం కాంగ్రెస్ సర్కార్ అమలుకు పూనుకోలేదు.

**బంగారం ధర పెరగడంతో...**

మొన్నటి వరకూ పెళ్లిళ్లు జరిగాయి. మళ్లీ పెళ్లిళ్ల సీజన్ ప్రారంభం కానుంది. జులై చివరి నుంచి నవంబరు నెల వరకూ మంచి ముహూర్తాలున్నాయి. దీంతో అనేక మంది ముహూర్తాలు పెట్టుకుని పెళ్లిళ్లకు సిద్ధమయ్యారు. ఎన్ని జంటలు ఒక్కటవుతున్నా ఇచ్చిన ప్రామిస్ మాత్రం అమలు కావడం లేదు. తులం బంగారం ఇవ్వాలంటే ఇప్పుడు సాధ్యమయ్యే పనికాదు. ఎందుకంటే పది గ్రాముల బంగారం ధర దాదాపు లక్ష రూపాయలకు చేరువలో ఉంది. అందుకే ప్రభుత్వం వెనకగడుగు వేస్తుందని అంటున్నారు. తులం బంగారం మాట దేముడెరుగు... కనీసం లక్ష రూపాయలైనా ఇచ్చి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలన్న డిమాండ్ వినపడుతుంది. మరి రేవంత్ సర్కార్ ఈ పథకానికి ముహూర్తం మాత్రం నిర్ణయించలేదు..

# కంటి చూపును కాపాడే ఆహారాలు ఇవి..!

### చేపలు, కోడిగుడ్లు మంచివి

### క్యారెట్లు, పాలకూర, బాదం గింజలు తీసుకోవచ్చు

### వీటిల్లో కంటిని కాపాడే ఇంగ్రెడియంట్లు



సర్వేంద్రియానాం నయనం ప్రధానం. మన శరీరంలో కళ్లకు ప్రాధాన్యం ఎంతో ఉంటుంది. కావాల్సిన పోషకాలు అందేలా చూసుకుంటే చాలు.. కంటి చూపును జాగ్రత్తగా కాపాడుకోవచ్చు. అలాగే, కంటి నరాలపై ఒత్తిడి లేకుండా చూసుకోవాలి. మధుమేహం, బీపీ ఉన్న వారు వాటిని నియంత్రణలో పెట్టుకుని, పోషకాహారం అందించడం ద్వారా కంటిచూపు దెబ్బతినకుండా చూసుకోవచ్చు. పోషకాలంటే విటమిన్ ఏ, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్ అందించాలి.

కంటి చూపు ఎందుకు తగ్గుతుంది? అనే దానికి వయసు పెరగడం ఒక కారణం. ఫోన్లు, కంప్యూటర్ల స్క్రీన్లను గంటల తరబడి చూస్తుంటే కంటికి విశ్రాంతి తగ్గి, నష్టం జరుగుతుంది. ఇవి కాకుండా ఒత్తిడి, పోషకాల లేమితోనూ కంటి చూపు మసకబారుతుంది.

**చేపలు**

కంటికి చేపలు ఎంతో మంచి చేస్తాయి. చేపల్లోనూ సాల్మన్ రకం మంచివి. వీటిల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా లభిస్తాయి. ఇవి ఆరోగ్యకరమైన కొవ్వులు. కనుక ఇవి చెడు కొవ్వులను తగ్గిస్తాయి. కళ్లు పొడిబారిపోకుండా, రెటీనాకు మేలు చేస్తాయి.

**బాదం గింజలు**

ఆల్మండ్స్ లో విటమిన్ ఈ తగినంత ఉంటుంది. ఇది కంటికి రక్షణనిస్తుంది. వయసు మీరడం వల్ల వచ్చే మాక్యులర్ డీజనరేషన్ నుంచి కాపాడుతుంది. అయితే, రోజులో బాదం గింజలను ఎక్కువ కాకుండా తీసుకోవాలి. అంటే ఒకేసారి మితిమీరి తినకూడదు.

**గుడ్లు**

కోడి గుడ్లలో విటమన్ ఏ, లూటిన్, జియాక్సాంతిన్, జింక్ ఉంటాయి. విటమిన్ ఏ కంటి కార్నియాకు ఎంతో అవసరం. కంటిలో కనిపించే ఉపరితలాన్ని కార్నియాగా పేర్కొంటారు. లూటిన్, జియాక్సాంతిన్ కంటికి సమస్యలు రాకుండా రక్షణనిస్తాయి. రెటీనా ఆరోగ్యానికి జింక్ సాయపడుతుంది.

లూటిన్, జియాక్సాంతిన్ ను మన శరీరం తయారు చేసుకోలేదు. పాలకూరలోనూ ఇవి లభిస్తాయి.

**క్యారెట్లు**

క్యారెట్లలోనూ విటమిన్ ఏ పుష్కలంగా లభిస్తుంది. పైన చెప్పుకున్న ప్రయోజనాలకు అదనంగా, ఇన్ఫెక్షన్ల నుంచి కూడా విటమిన్ ఏ రక్షణనిస్తుంది.

నానబెట్టిన బాదం గింజలను రోజూ ఉదయం తినాలి

పొద్దున్నే నిమ్మరసం కలిపిన నీరు తాగాలి

స్ట్రెచింగ్ వ్యాయామాలతో నూ మంచి ఫలితాలు



# ఇలా చేస్తే.. జీర్ణక్రియకు తిరుగుండదు!

నేడు మారిన జీవనశైలి వల్ల ఎంతో మంది జీర్ణ సంబంధిత సమస్యలను ఎదుర్కొంటున్నారు. మన జీర్ణ వ్యవస్థ శరీరానికి కావాల్సిన ముఖ్యమైన పోషకాలను సంగ్రహిస్తుంది. వ్యర్థాలను తొలగిస్తుంది. నోటి నుంచి పేగుల వరకు ఈ వ్యవస్థకు ఎంతో ప్రాధాన్యం ఉంది. కడుపులో అసౌకర్యం, జీర్ణ సమస్యలతో తిన్నది వంటికి కూడా పట్టదు. బరువు తగ్గుతారు. ఈ సమస్యల నుంచి బయట పడేందుకు, జీర్ణశక్తిని పెంచుకునే ఉపాయాలు ఉన్నాయి.

**బాదం గింజలు**

బాదం గింజల్లో మంచి పోషకాలు ఉంటాయని తెలిసిందే. విటమిన్ ఈ, మెగ్నీషియం, మాంగనీస్, కాపర్, ప్రొటీన్, ముఖ్యమైన కెమికల్స్, ఫ్లావనాయిడ్, మినరల్స్ ఉంటాయి. మంచి కొలెస్ట్రాల్ కు కారణమవుతుంది. చెడు కొలెస్ట్రాల్, రక్తపోటును తగ్గిస్తుంది. దీంతో గుండె కు కూడా రక్షణ ఏర్పడుతుంది. అమెరికన్ జర్నల్ ఆఫ్ క్లినికల్ న్యూట్రిషన్ లో ప్రచురితమైన తాజా అధ్యయనం ఫలితాల ప్రకారం.. ప్రతి రోజూ బాదం తినడం వల్ల బ్యుటిరేట్ సింథసిస్ ప్రక్రియ మెరుగుపడుతుందని తెలిసింది. ఇది షార్ట్ చైన్ ఫ్యాటీ యాసిడ్. దీనివల్ల పేగుల ఆరోగ్యం బలపడుతుంది. పైగా బాదంలో ఉండే ఫైబర్ కూడా జీర్ణవ్యవస్థకు మంచి చేస్తుంది.

**నిమ్మరసం కలిపిన నీరు**

మనలో ఎక్కువ మందికి ఉదయం నిద్ర లేవగానే టీ లేదా కాఫీ తాగే అలవాటు ఉంటుంది. కానీ దీనికి బదులు నిమ్మరసం కలిపిన నీరు తాగి చూడండి. ఇది జీర్ణ వ్యవస్థకు ప్రేరణనిస్తుంది. కడుపుబ్బరం, కడుపులో మంట నుంచి ఉపశమనం లభిస్తుంది. ఎందుకంటే నిమ్మరసం కడుపులోకి వెళ్లిన తర్వాత అక్కడి నుంచి టాక్సిన్లను బయటకు పంపిస్తుంది. నిమ్మలో ఉండే అసిడిటీ జీర్ణ రసాలను ఉత్పత్తయ్యేలా చేస్తుంది. దీంతో తీసుకున్న ఆహారం కూడా చక్కగా జీర్ణమవుతుంది.

**వ్యాయామం**

ఉదయం వేళ వ్యాయామం మరో ముఖ్యమైన అంశం. స్ట్రెచింగ్ వ్యాయామాలు చేయాలి. యోగా చేసుకోవచ్చు. రక్త ప్రసరణ పెరిగేలా వేగంగా నడవడం, ఏరోబిక్ వ్యాయామాలు, లేదంటే కాళ్లూ, చేతులను కదిలించేవి అయినా చేసుకోవచ్చు. దీనివల్ల కూడా జీర్ణశక్తి బలపడుతుంది. ముక్కు ద్వారా దీర్ఘ శ్వాస తీసుకుని నోటి ద్వారా విడుదల చేసేదీ అనుసరించొచ్చు.

# మోనికకు వాళ్లిద్దరు అంత గొప్ప వీరాభిమానులా?





సూపర్ స్టార్ రజనీకాంత్ కథానాయకుడిగా నటిస్తోన్న 'కూలీ' రిలీజ్ కు రెడీ అవుతోన్న సంగతి తెలిసిందే. దీంతో సోషల్ మీడియాలో ప్రచారం కూడా మొదలైంది. లిరికల్ సింగిల్స్ రిలీజ్ అవుతున్నాయి. తాజాగా ఇటీవలే పూజాహెగ్డేపై చిత్రీకరించిన %-%మోనిక%-% అంటూ సాగే ఐటం పాటను రిలీజ్ చేసారు. మాస్ నెంబర్ ఆద్యంతం ఆకట్టుకుంటుంది. రెడ్ కలర్ ఔట్ ఫిట్ లో అందాల భామ పూజా స్టెప్ అందుకుంటే? కుర్రాళ్ల గుండెల్లో సలపరం మొదలవుతుంది. ఈ పాటలో పూజా హెగ్డే ఎనర్జీ మామూలుగా లేదు. గ్లామరస్, రెట్రో-స్టైల్ డ్యాన్స్ మూవ్స్ తో పూజా ఆకట్టు కుంది. పాటలో పూజాహెగ్డే పాత్ర పేరు మోనిక. మరి ఇంతకీ ఎవరీ మోనికా అంటే? మోనికా బెల్లూచికి ఒక ఇటాలీయన్ నటి. మంచి డాన్సర్ కూడా. మోనికా బెల్లూచీకి అనిదరుర్, లోకేష్ కనగరాజ్ లు వీరాభి మానులట. తొలుత ఈపాట మోనికా బెల్లూచీ పూర్తి పేరు మీదే ఉండాలనుకున్నారుట. కానీ తర్వాత పూజా హెగ్డే మోనికగా మార్చినట్లు లోకేష్ తెలిపాడు.

చిన్ననాటి నుంచి ఆమెను ఆరాధించేవాడినని మోనిక నటించిన 'మాలేనా' సినిమా అప్పట్లో టీనేజర్స్ అందరికీ హాట్ ఫేవరెట్ గా తెలిపాడు. హాలీవుడ్ కంటెంట్ యాక్సెస్ ఉన్న ప్రతీ ఒక్కరికీ ఈ సినిమా గురించి తెలిసే ఉంటుంది. ఇప్పుడిదే పేరుతో పూజాహెగ్డే కి లోకేష్ క్యారెక్టర్ రాయడం అంటే లోకేష్ ఆ బ్యూటీకి ఎంతగా కనెక్ట్ అయ్యాడో అద్దం పడుతుంది. మొత్తానికి లోకేష్ కనగరాజ్ అభిమానించే గ్రేట్ పెర్ఫార్మర్ కూడా ఒకరున్నారని ఈసందర్భంగా బయట పడింది. లోకేష్ గొప్ప క్రియేటర్ మాత్రమే కాదు అంతకు మించి మంచి నటీమణుల విషయంలో మంచి అభిరు చిగల దర్శకుడిగానూ ప్రూవ్ అవుతున్నాడు. మాస్ తో పాటు వెస్ట్రన్ బీట్స్ అందిండచడంలో అనిరుద్ దిట్ట. తనదైన మార్క్ మాస్ కు వెస్ట్రన్ జోడించాడంటే ఆ పాటకు తిరుగుండదు. మోనిక పాట నెట్టింట వైరల్ గా మారిన సంగతి తెలిసిందే.

**వర్షం కురిసినా, నివేదా పేతురాజ్ ఉల్లాసంగా ఉంచుతుంది**

# అనుష్క ఫస్ట్ లవ్ అతడే..

టాలీవుడ్‌లో సెన్సిబుల్ పెర్ఫార్మెన్స్, స్ట్రాంగ్ ఫీమేల్ రోల్స్‌తో సత్తా చాటిన నటి అనుష్క శెట్టి. బాహుబలి తర్వాత ఆమె క్రేజ్ దేశవ్యాప్తంగా విస్తరించింది. అంతకుముందే 'అరుంధతి', 'వేదం', 'భాగమతి' వంటి చిత్రాలతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న అనుష్క.. బాహుబలి తర్వాత తన సినిమాల ఎంపికలో చాలా జాగ్రత్త వహిస్తోంది. కమర్షియల్ సినిమాలకు దూరంగా ఉండి కంటెంట్‌కి ప్రాధాన్యతనిచ్చే కథలే ఎంచుకుంటోంది. వాస్తవానికి అనుష్క లాంటి స్టార్ హీరోయిన్, క్రేజ్ ఉన్న సమయంలో వరుస సినిమాలు చేయవచ్చు. కానీ ఆమె మాత్రం స్క్రిప్ట్‌కి న్యాయం చేయగల పాత్రలకే ఓకే చెబుతోంది. అందుకే గత కొన్నేళ్లలో ఆమె చేసిన సినిమాల సంఖ్య తక్కువైనా, ప్రతి ప్రాజెక్ట్ ప్రత్యేకంగా నిలిచింది. ఇటీవలే పూర్తయిన 'ఘాటీ' సినిమా కూడా వైవిధ్యభరితమైన కథతో రూపొందినట్లు సమాచారం. ఇది విడుదలకు సిద్ధంగా ఉంది.ఇదిలా ఉండగా, అనుష్క తన వ్యక్తిగత జీవితంలో అరుదుగా స్పందిస్తుంటుంది. అయితే గతంలో ఓ ఇంటర్వ్యూలో తన ఫస్ట్ లవ్ గురించి చెప్పింది. ఇక ఇప్పుడు అది సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. "ఆరో తరగతి చదువుతున్నప్పుడు మా క్లాస్‌లో ఓ బాలుడు వచ్చి నాకు 'ఐ లవ్ యూ' అన్నాడు. అప్పుడు ఆ మాట అర్థం కాకపోయినా, ఏదో కొత్త ఫీలింగ్ కలిగింది. నేనూ సరిగ్గా తెలియకపోయినా 'ఓకే' చెప్పాను. అది చిన్న విషయమే కానీ, ఇప్పటికీ ఆ జ్ఞాపకం మధురంగా మిగిలిపోయింది" అంటూ అనుష్క చెప్పిన ఈ విషయంపై నెటిజన్లు భిన్నంగా స్పందిస్తున్నారు.ఈ మాటలతో అనుష్కలోని అమాయకత్వం, నిజాయితీ బయటపడింది. స్టార్ స్టేటస్ ఉన్నప్పటికీ చిన్నప్పటి ప్రేమ జ్ఞాపకాన్ని ఈ విధంగా పంచుకోవడం అభిమానులకు ఆసక్తికరంగా అనిపించింది. "అనుష్క ఎప్పటికీ పాజిటివ్ పర్సనాలిటీ" అంటూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. ప్రస్తుతం ఆమె నటించిన 'ఘాటీ' సినిమాపై బాగానే అంచనాలున్నాయి.



**మిమీ చక్రవర్తి కొత్త క్యాండిడ్ ఫ్రేమ్ కేవలం విస్మయం కలిగిస్తుంది**